

అనుమతులొచ్చాక ధర్నాలు ఎందుకు : మంత్రి నారాయణ

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



సౌదీలో ఘోర బస్సు ప్రమాదం.. బాధితులను ఆదుకోవాలన్న కేసీఆర్


సంపుటి : 03 సంచిక : 276 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, మంగళవారం 18-11-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


### 2014-19 మధ్యలో

## లక్షకోట్లు పెట్టుబడులు వస్తాయి

### చంద్రబాబుకు గుడివాడ అమర్నాథ్ కౌంటర్

సీఎం చంద్రబాబుకు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కౌంటర్ ఇచ్చారు.

గతంలో మూడు సార్లు ఇలానే సీఐఐ సదస్సులు నిర్వహించారు. 2014-19 మధ్యలో లక్షకోట్లు పెట్టుబడులు వస్తాయని నమ్మించారు.

మొత్తం మీద 35వేలకోట్లు మాత్రమే రూపాంతరం చెందాయి.



సీఎం చంద్రబాబుకు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కౌంటర్ ఇచ్చారు. గతంలో మూడు సార్లు ఇలానే సీఐఐ సదస్సులు నిర్వహించారు. 2014-19 మధ్యలో లక్షకోట్లు పెట్టుబడులు వస్తాయని నమ్మించారు. మొత్తం మీద 35వేలకోట్లు మాత్రమే రూపాంతరం చెందాయి. మిగతా 2లో

### 'ముస్లింలీగ్-మావోయిస్టు కాంగ్రెస్'ను తిరస్కరించారు



బిహార్ ప్రజలు బుద్ధి చెప్పారు

కుల రాజకీయాలను తిప్పికొట్టారు

దేశానికి ఇది శుభసూచకం

ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి

సూరత్: ముస్లింలీగ్-మావోయిస్టు కాంగ్రెస్ గా మారిన కాంగ్రెస్ పార్టీని బిహార్ ప్రజలు పూర్తిగా తిరస్కరించారని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టంచేశారు. ఆ పార్టీకి గట్టిగా మిగతా 2లో

### అన్నదాత సుఖీభవ

## నిధుల విడుదల తేదీ ఖరారు

### ఈ నెల 19న 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు

ఏపీ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది.

వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం నిధుల విడుదలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సమీక్షలో అన్నదాత సుఖీభవ నిధుల విడుదల తేదీని ఖరారు చేశారు.



ఏపీ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మిగతా 2లో

### 'చంద్రబాబు ఆంధ్రుల ద్రోహి అని మరోసారి రుజువు చేసుకున్నారు'



- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ తమ లక్ష్యమని చంద్రబాబు తేల్చేశారు
- విశాఖ స్టీల్ ప్లాంట్‌పై సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు ఖండిస్తున్నాం
- మాజీ డిప్యూటీ సీఎం పి.రాజన్నదొర, మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు స్పష్టీకరణ మిగతా 2లో

ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేసింది.

ఈ సంస్థను ప్రైవేటైజేషన్ చేయడం లేదని.. ప్రగతి వైపు ప్రస్థానం సాగిస్తుందని స్పష్టం చేసింది.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 17 నెలల్లో ఉక్కు పరిశ్రమకు రూ.15 వేల కోట్ల సాయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించినట్లు తెలిపింది

ప్రజల పక్షాన నిలిచిన గొప్ప యోధుడు రామోజీ అని ప్రశంస

ప్రతిపక్షం బలహీనంగా ఉన్నప్పుడు ఆయనే ఆ పాత్ర పోషించారని వెల్లడి

నమ్మిన విలువల కోసం చివరి శ్వాస వరకు పోరాడారన్న ముఖ్యమంత్రి

రామోజీ స్ఫూర్తితో తెలుగు భాష పరిరక్షణకు కృషి చేస్తానని హామీ

వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి అవార్డుల ప్రదానం

### వైజాగ్ స్టీల్ ప్లాంట్


## బలోపేతం అవుతుంది

### విశాఖ ఉక్కుపై ప్రభుత్వం కీలక ప్రకటన

### నమ్మిన సిద్ధాంతం కోసం దేనినైనా వదులుకునే తత్వం ఆయనది

### ప్రగతి వైపు ప్రస్థానం సాగిస్తుందని స్పష్టం చేసింది.

విశాఖ ఉక్కు పరిశ్రమపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ సంస్థను ప్రైవేటైజేషన్ చేయడం లేదని.. ప్రగతి వైపు ప్రస్థానం సాగిస్తుందని స్పష్టం చేసింది. ఎన్డీయే ప్రభుత్వ మిగతా 2లో




### బాలయ్య జోలికి వస్తే చర్మం ఒలిచేస్తా



- హిందూపురంలో వైసీపీ కార్యాలయంపై టీడీపీ కార్యకర్తల దాడి
- బాలకృష్ణపై వైసీపీ నేతల వ్యాఖ్యలతో రాజుకున్న వివాదం
- కొందరు చిల్లర వెధవలు బాలయ్య గురించి మాట్లాడారన్న ఎమ్మెస్ రాజు

వైసీపీకి శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మిగతా 2లో

### బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఉరిశిక్ష

బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఢాకా ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఉరిశిక్ష విధించింది.



బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఢాకా ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఉరిశిక్ష విధించింది. ఢాకా అల్లర్ల కేసులో సుదీర్ఘ విచారణ చేసిన న్యాయస్థానం..ఇరుపక్షాల వాదనలు విన్నాక మిగతా 2లో

### పాకిస్థాన్ లో రాజ్యాంగ సవరణ చిచ్చు... భగ్గుమన్న నిరసన జ్వాలలు

పాకిస్థాన్‌లో 27వ రాజ్యాంగ సవరణపై తీవ్ర వ్యతిరేకత

సింధ్ వనరులను దోపిడీ చేసేందుకేనంటూ ఆందోళనలు

అధ్యక్షుడికి జీవితకాలం రక్షణ కల్పించడంపై విపక్షాల ఆగ్రహం



పాకిస్థాన్‌లో ఇటీవల ఆమోదం పొందిన 27వ రాజ్యాంగ సవరణ తీవ్ర రాజకీయ దుమారాన్ని రేపుతోంది. ఈ సవరణకు వ్యతిరేకంగా సింధ్ ప్రావిన్స్‌లో నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. పాకిస్థాన్ అవామీ తెహ్రీక్ (పీఏటీ), దాని మహిళా విభాగం మిగతా 2లో

### రాగి గనిలో ఘోర ప్రమాదం.. 32 మంది మృతి

ఆఫ్రికాలోని కాంగోలో ఘోర రోడ్డు ప్రమాద ఘటన చోటుచేసుకుంది.

కాంగోలోని రాగి గనిలో వంతెన కూలిపోయిన ఘటనలో 32 మంది మృతి కార్మికులు మృతి చెందారు



కాంగో: ఆఫ్రికాలోని కాంగోలో ఘోర రోడ్డు ప్రమాద ఘటన చోటుచేసుకుంది. కాంగోలోని రాగి గనిలో వంతెన కూలిపోయిన ఘటనలో 32 మంది మృతి కార్మికులు మృతి చెందారు. మిగతా 2లో

### కవిత కాంగ్రెస్ పార్టీ ట్రాప్ లో పడ్డారు




- జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తరవాత కవిత చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ నేతలు ఒక్కొక్కరుగా స్పందిస్తున్నారు.
- కవిత టార్గెట్ గా విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారు.తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద సంచలన వ్యాఖ్యలు చేశారు.
- కవితకు గత పదేళ్లలో ఎంపీగా, ఎమ్మెల్సీగా పదవులు అనుభవించినప్పుడు కనిపించని సమస్యలు ఇప్పుడే కనిపిస్తున్నాయా అని ప్రశ్నించారు.

జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తరవాత కవిత చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ నేతలు ఒక్కొక్కరుగా స్పందిస్తున్నారు. కవిత టార్గెట్ గా విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారు.తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే మిగతా 2లో

తెలంగాణ రైజింగ్ నిర్వహణు తీరుతెన్నులపైనా జరగనున్న చర్చ

సౌదీ అరేబియాలో భారత యాత్రికుల బస్సుకు ఘోర ప్రమాదం

డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో 42 మంది సజీవ దహనం

మృతుల్లో హైదరాబాద్ మల్లేపల్లికి చెందిన 16 మంది ఉన్నట్లు సమాచారం

ఘటనపై స్పందించిన సీఎం రేవంత్.. సహాయక చర్యలకు ఆదేశం

ఇప్పుడు వాటి సరసన రామోజీ ఫిలింసిటీ కూడా చేరింది: సీఎం రేవంత్ రెడ్డి

రామోజీరావు 89వ జయంతి సందర్భంగా ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానం

రామోజీ ఫిల్మ్ సిటీ తెలంగాణకు నాలుగో అద్భుతం అన్న సీఎం రేవంత్ రెడ్డి

ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరు

తెలుగు సినిమా ఎదుగుదలలో ఆర్ఎఫ్‌సీ పాత్రను కొనియాడిన ముఖ్యమంత్రి

ఈనాడు, ఈటీవీ తెలుగు ప్రజల జీవితంలో భాగమయ్యాయని వ్యాఖ్య

రామోజీ ఆశయాలను కొనసాగిస్తున్న కుటుంబాన్ని అభినందించిన రేవంత్

### సౌదీ బస్సు ప్రమాదంపై


## సీఎం రేవంత్ దిగ్భ్రాంతి.

### సచివాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### పాత రిజర్వేషన్లతోనే 'స్థానికం'?

### పార్టీ తరఫున 42% సీట్లు కేటాయించాలన్న యోచనలో ప్రభుత్వం

### గిగ్ వర్కర్స్ సంక్షేమం కోసం పాలసీని ఆమోదించనున్న మంత్రివర్గం




సౌదీ అరేబియాలోని బదర్ - మదీనా మధ్య జరిగిన బస్సు ప్రమాదంలో 42 మంది భారతీయులు సజీవదహనమయ్యారు. ఈ ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో హైదరాబాద్ కు చెందిన వారు ఎక్కువగా ఉన్నట్లు సమాచారం రావడంతో.. దీనిపై పూర్తి వివరాలు తెలుసుకోవాలని సీఎస్, డీజీపీకి కీలక ఆదేశాలు జారీ చేశారు. బాధిత కుటుంబాలకు సహాయం అందించేందుకు మిగతా 2లో

### ఇలా అయితే.. తెలంగాణలో గెలవడం కష్టమే



- తెలంగాణ బీజేపీ కీలక నేత, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు.
- ఆయన ఓ మీడియా ఛానల్ ప్రతినిధితో మాట్లాడారు.
- తెలంగాణలో డివిజన్ పాలిటిక్స్‌తో గెలవలేం అని అన్నారు.
- ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని చెప్పారు.

తెలంగాణ బీజేపీ కీలక నేత, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన ఓ మీడియా ఛానల్ ప్రతినిధితో మాట్లాడారు. మిగతా 2లో

## బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఉరిశిక్ష

ఆమెను దోషిగా తేల్చింది. నేర నిర్ధారణ కావడంతో 458 పేజీల తీర్పును వెలువరించింది. గతేడాది బంగ్లాదేశ్ లో జరిగిన అల్లర్లలో అనేక మంది ప్రాణాలు కోల్పోగా.. షేక్ హసీనా ప్రజలపై కాల్పులకు ఆదేశించడంతోనే ఈ దారుణం జరిగిందని పిటిషనర్ న్యాయస్థానానికి తెలిపారు.గతేడాది జులై, ఆగస్టు నెలల్లో బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో జరిగిన ఆందోళనల్లో 1400 మంది మరణించినట్లు ఐసీటీ న్యాయమూర్తి వెల్లడించారు. తనకు వ్యతిరేకంగా నిరసన చేస్తున్నవారిని చంపేయాలని ఆదేశించడం దారుణమన్నారు. షేక్ హసీనా తీరు మానవత్వానికే మాయని మచ్చ అని, అమాయకుల్ని కాల్చి చంపాలని ఆదేశాలిచ్చారని పేర్కొన్నారు. ఆగస్టు 5వ తేదీన ఢాకాలో నిరసనకారులపై ఆర్మీ కాల్పులు జరిపిందని మరో న్యాయమూర్తి తీర్పులో ప్రస్తావించారు. గాయపడినవారికి వైద్యం అందించేందుకు కూడా నిరాకరించడం హేయమన్నారు. ఈ కేసులో తీర్పు ఇవ్వడంలో ఏదైనా ఆలస్యం జరిగితే క్షమించాలని న్యాయమూర్తులు కోరారు.ఢాకా అల్లర్ల కేసులో నేడు తీర్పు నేపథ్యంలో బంగ్లాదేశ్ లో, ముఖ్యంగా ఢాకాలో పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. వాహనాలు తగలబెట్టేందుకు, బాంబులు విసిరేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే వారిపై వెంటనే కాల్పులు జరపాలని ఢాకా పోలీస్ చీఫ్ షేక్ మహమ్మద్ సజ్జత్ అలీ ఆదేశాలు ఇచ్చారు.

### పాకిస్థాన్ లో రాజ్యాంగ సవరణ చిచ్చు... భగ్గుమన్న నిరసన జ్వాలలు

సింధియానీ తెహ్రీక్ (ఎస్టీ) ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. కార్పొరేట్ ఫార్మింగ్, సింధు నదిపై కొత్త కాలువలు, సింధ్ వనరుల దోపిడీని నిరసిస్తూ కార్యకర్తలు వీధుల్లోకి వచ్చి తమ గళం వినిపిస్తున్నారు.జైల్ రోడ్ నుంచి స్థానిక ప్రెస్ క్లబ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టీ అధ్యక్షుడు వసంత్ ఖాన్ మాట్లాడుతూ, 27వ సవరణ ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని అభివర్ణించారు. ఈ సవరణ ద్వారా పాలకులు రాజ్యాంగాన్ని వక్రీకరించి, ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. సింధ్ ఖనిజ, ఇతర వనరులను అడ్డూ అదుపూ లేకుండా దోచుకోవడానికే ఈ సవరణను తీసుకొచ్చారని ధ్వజమెత్తారు. కార్పొరేట్ ఫార్మింగ్ పేరుతో లక్షలాది ఎకరాల భూములను బడా సంస్థలకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని విమర్శించారు.ర్యాలీ ముగింపులో పలు తీర్మానాలను ఆమోదించారు. 27వ సవరణ కింద అధ్యక్షుడికి, ఫీల్డ్ మార్షల్‌కు జీవితకాలం రక్షణ కల్పించడాన్ని తీవ్రంగా ఖండించారు.

## రాగి గనిలో ఘోర ప్రమాదం.. 32 మంది మృతి

దీనికి సంబంధించిన షాకింగ్ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.వివరాల ప్రకారం.. కాంగోలో లువాలాబా ప్రావిన్స్‌లోని కలాండో సైట్‌లో రాగి గని ఉంది. ఆ మైనింగ్‌లో వందలమంది కార్మికులు పనిచేస్తున్నారు. అయితే, ఇందులో కాల్పుల శబ్దం వినిపించడంతో ఇరుకైన వంతెనపై ఒక్కసారిగా కార్మికులు పరుగులు తీశారు. దీంతో వంతెన కుప్పకూలిపోయింది. ఈ ప్రమాదం కారణంగా దాదాపు 32 మంది చనిపోయినట్లు మైనింగ్ ఏజెన్సీ తెలిపింది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.ఇక, కాంగోలో మైనింగ్ గని ముఖ్యమైన జీవనాధారం. దాదాపుగా 20 లక్షల మంది ఈ గని ద్వారా ఉపాధి పొందుతున్నారు. పరోక్షంగా లక్షలాది దీని మీద ఆధారపడి బతుకుతున్నారు. అయితే ఇంత మంది ఉపాధి పొందుతున్న ఈ గనిలో భద్రతా చర్యలు సరిగ్గా లేవు. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

## కవిత కాంగ్రెస్ పార్టీ ట్రాప్ లో పడ్డారు

కేపీ వివేకానంద సంచలన వ్యాఖ్యలు చేశారు. కవితకు గత పదేళ్లలో ఎంపీగా, ఎమ్మెల్సీగా పదవులు అనుభవించినప్పుడు కనిపించని సమస్యలు ఇప్పుడే కనిపిస్తున్నాయా అని ప్రశ్నించారు. ఆమె ఎవరిని సంతోషపెట్టడానికి, ఎవరికి ప్రయోజనం కలిగించడానికి ఏ పార్టీకి లాభం చేకూర్చడానికి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అడిగారు. జూబ్లీహిల్స్ ఫలితాల తరవాత వ్యంగ్యంగా కామెంట్లు చేయడం, కృష్ణార్పణమంటూ సెటైర్లు వేయడం ఎవరిని సంతోష పెట్టడానికి అని ప్రశ్నించారు. కవిత కాంగ్రెస్ పార్టీ ట్రాప్ లో పడ్డారని ఆరోపించారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితపై బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "కారణజన్ముడి కడుపున కవిత లాంటి రాక్షసి పుట్టడం దురదృష్టకరం" అంటూ సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కుమ్మక్కై తన వ్యాపారాలను కాపాడుకునేందుకే కవిత.. తండ్రి కేసీఆర్, సోదరుడు కేటీఆర్‌తో పాటు పార్టీపై విమర్శలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

## ఇలా అయితే.. తెలంగాణలో గెలవడం కష్టమే

తెలంగాణలో డివిజన్ పాలిటిక్స్‌తో గెలవలేం అని అన్నారు. ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని చెప్పారు. కులం, మతం ప్రాతిపదికగా ఎక్కడా రాజకీయాలు నిలబడవు అని అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టారు.. గతంలో కేసీఆర్ పనినే ఇప్పుడు రేవంత్ రెడ్డి చేశారు.. ఇద్దరికీ తేడా ఏం లేదని అన్నారు. కాంగ్రెస్ గతంలో ఎక్కడ ఉపఎన్నిక జరిగినా డిపాజిట్ కోల్పోయింది.. ఈ విషయాన్ని ఆ పార్టీ నేతలు మర్చిపోవద్దు అని హితవు పలికారు.కాగా, జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో హిందువులే టార్గెట్‌గా బండి సంజయ్ ప్రచారం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే.. అది ఎంఐఎంకు వేసినట్లే అని చెప్పారు. ఇంకా ఘాటుగా మొలధారం లేనోడికే అంతుంటే.. మొలధారం ఉన్న మనకెంత ఉండాలి.. హిందువులంతా బీజేపీకి ఓటు వేయాలని విస్తృతంగా ప్రచారం చేశారు. అయితే.. తాజాగా మతం ప్రాతిపదికన చేసే రాజకీయాలు నిలబడవు అని ఈటల కామెంట్ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. మరోసారి బండి, ఈటల మధ్య వైరం ముదురుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

### 'చంద్రబాబు ఆంధ్రుల ద్రోహి అని మరోసారి రుజువు చేసుకున్నారు'

విశాఖపట్నం: చంద్రబాబు ఆంధ్రుల ద్రోహి అని మరోసారి రుజువు చేసుకున్నారని :మాజీ డిప్యూటీ సీఎం పి.రాజన్నదొర, మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ధ్వజమెత్తారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ తమ లక్ష్యమని చంద్రబాబు తేల్చేశారని, సీఎం చంద్రబాబు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ మేరకు రాజన్నదొర, సీదిరి అప్పలరాజులు సంయుక్త ప్రకటనలో ఏమన్నారంటే..'వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా, నాటి సీఎం వైఎస్ జగన్ అడ్డుకున్నారు. అప్పుడు విపక్షంలో ఉన్న సీఎం చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్.. నాటి ప్రభుత్వంపై ఇష్టానుసారం విమర్శలు చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకోలేక పోతోందని దుమ్మెత్తి పోశారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక, నిస్సిగ్గుగా, నిర్లజ్జగా యూటర్న్ తీసుకున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నామంటూ, ఒకవైపు ప్రజలను మభ్య పెడుతూ, మరోవైపు ఆ దిశలో కేంద్ర చర్యలను పూర్తిగా సమర్థిస్తున్నారు.

## బాలయ్య జోలికి వస్తే చర్మం ఒలిచేస్తా

ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. తన అభిమాన నటుడు, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ జోలికి వస్తే చర్మం ఒలిచేస్తామంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. తాను బాలయ్య అభిమానిగా ఈ హెచ్చరిక చేస్తున్నానని ఆయన స్పష్టం చేశారు.హిందూపురంలో బాలకృష్ణపై కొందరు వైసీపీ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేయడంతోనే ఈ వివాదం మొదలైందని రాజు పేర్కొన్నారు. "హిందూపురంలో కొందరు చిల్లర వెధవలు బాలయ్య గురించి మాట్లాడారు. దీంతో ఆవేశానికి లోనైన మా కార్యకర్తలు వైసీపీ కార్యాలయంపై దాడి చేశారు. ఇది మీకు, మీ అధినేతకు కూడా మా హెచ్చరిక" అని ఆయన వ్యాఖ్యానించారు. కాగా, హిందూపురంలోని వైసీపీ కార్యాలయంతో పాటు, పార్టీ ఇన్చార్జ్ దీపిక రెడ్డి భర్త కార్యాలయంపై కూడా టీడీపీ కార్యకర్తలు దాడి చేయడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

### అనుమతులొచ్చాక ధర్నాలు ఎందుకు : మంత్రి నారాయణ

నెల్లూరులోని చింతారెడ్డిపాలెం క్రాస్ రోడ్డు వద్ద అండర్ పాస్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం పచ్చ జెండా ఊపిన విషయం విదితమే.అయితే దీనిపై పలువురు ధర్నాలు చేయడాన్ని రాష్ట్ర మంత్రి నారాయణ తప్పుబట్టారు. కేంద్ర ప్రభుత్వం చింతారెడ్డి పాలెం క్రాస్ రోడ్డు వద్ద అండర్ పాస్ ను సాంక్షన్ చేసిందన్నారు. అనుమతులు వచ్చాక దాన్ని రాజకీయం చేయటం సిగ్గుచేటని అన్నారు. ఒక పథకం మంజూరు అయిన తరువాత టెండర్లు పిలిచి పనులు ప్రారంభించడానికి కొంత సమయం పడుతుందన్నారు.పనులు మొదలయ్యే దశలో ఆ పథకం కావాలంటూ కొందరు ధర్నాలు చేయడం ఏమిటని నిలదీశారు. ఈ బ్రిడ్జి విషయంలో నెల్లూరువాసులెవరూ ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ అనుమతుల మంజూరు, పనులు చేసే విధానం వేరే ఉంటుందన్నారు. మూడు నెలల్లో టెండర్లు పిలుస్తారని ప్రకటించారు. పని ప్రారంభించిన తర్వాత ఏడాదిలో పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం సిటీ పరిధిలో వివిధ పాఠశాలల్లో జరుగుతున్న ఆధునీకరణ పనులను పరిశీలించారు.

### సౌదీలో ఘోర బస్సు ప్రమాదం..
### బాధితులను ఆదుకోవాలన్న కేసీఆర్

సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన పలువురు యాత్రికులు మరణించారు. ఉమ్రా యాత్రలో భాగంగా మక్కా నుంచి మదీనా వెళుతున్న బస్సు అగ్నిప్రమాదానికి గురవడంతో 42 మంది సజీవదహనమయ్యారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఉమ్రా యాత్ర ముగించుకుని మదీనాకు వెళుతున్న యాత్రికుల బస్సు ఇవాళ తెల్లవారుజామున 1:30 గంటలకు బదర్-మదీనా మార్గమధ్యంలోని ముఫరహత్ వద్ద ఓ డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టింది. దీంతో బస్సులో భారీగా మంటలు చెలరేగి, నిద్రలో ఉన్న ప్రయాణికులు అగ్నికి ఆహుతయ్యారు. మృతుల్లో 20 మంది మహిళలు, 11 మంది చిన్నారులు ఉన్నట్లు సమాచారం.ఈ దుర్ఘటనలో మరణించిన వారిలో హైదరాబాద్‌లోని మల్లేపల్లి బజార్‌ఘాట్‌కు చెందిన 16 మంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటన పట్ల విచారం వ్యక్తం చేసిన కేసీఆర్, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి మృతుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు.ప్రమాదం నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం సచివాలయంలో ఒక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. బాధితుల వివరాల కోసం 79979 59754, 99129 19545 నంబర్లలో సంప్రదించాలని అధికారులు సూచించారు.

# సౌదీ బస్సు ప్రమాదంపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి.

వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశాలతో సీఎస్ రామకృష్ణ ఢిల్లీలోని రెసిడెంట్ కమిషనర్, విదేశాంగశాఖ అధికారులతో మాట్లాడారు.

**సచివాలయంలో కంట్రోల్ రూమ్**

సౌదీ బస్సు ప్రమాదంలో మరణించినవారి కుటుంబాల కోసం సచివాలయంలో స్పెషల్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. మక్కాకు వెళ్లినవారి కుటుంబ సభ్యులు వివరాల కోసం79979 59754, 99129 19545 నంబర్లను సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 42 మంది భారత యాత్రికులు సజీవ దహనమైన విషయం తెలిసిందే. ఉమ్రా యాత్ర ముగించుకుని మక్కా నుంచి మదీనాకు వెళుతున్న బస్సు, బదర్-మదీనా మధ్యలోని ముఫరహత్ ప్రాంతంలో సోమవారం తెల్లవారుజామున 1:30 గంటలకు డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సుకు మంటలు అంటుకోవడంతో అందులో ఉన్న యాత్రికులు సజీవ దహనమయ్యారని ఇంగ్లిష్ మీడియా కథనాలు వెల్లడించాయి. మృతుల్లో 20 మంది మహిళలు, 11 మంది చిన్నారులు ఉన్నట్లు సమాచారం.ఈ దుర్ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై పూర్తి వివరాలు తెలుసుకోవాలని, కేంద్ర, సౌదీ ఎంబసీ అధికారులతో సమన్వయం చేసుకుని తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బాధితుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు సచివాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సహాయం కోసం 79979 59754, 99129 19545 నంబర్లలో సంప్రదించాలని అధికారులు సూచించారు.మృతుల్లో హైదరాబాద్‌లోని మల్లేపల్లి బజార్ ఘాట్‌కు చెందిన 16 మంది యాత్రికులు ఉన్నట్లు తెలుస్తోంది. వీరంతా ఉమ్రా ట్రావెల్స్ ద్వారా యాత్రకు వెళ్లినట్లు ప్రాథమిక సమాచారం. ఈ వార్త తెలియడంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం ఈ నెల 17న మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో సమావేశం కానుంది. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణతోపాటు ఇతర కీలకాంశాలపై చర్చించి ఈ భేటీలో నిర్ణయం తీసుకోనుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవోలపై అమలును నిలిపేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులివ్వగా దీన్ని సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినా చుక్కెదురవడం తెలిసిందే.మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో జరుగుతున్న జాప్యంపై పలువురు వ్యక్తులు వేసిన మరో కేసును ఇటీవల విచారించిన హైకోర్టు.. ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను ఈ నెల 24కు వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో దీనిపై కేబినెట్ విస్తృతంగా చర్చించి ఎన్నికల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. పాత రిజర్వేషన్ల ఆధారంగానే ఎన్నికలకు వెళ్లాలని.. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ తరపున బీసీలకు కనీసం 42 శాతం సీట్లను కేటాయించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. దీనిపై మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సాధించిన ఘన విజయంపైనా కేబినెట్ భేటీలో ప్రభుత్వం విస్తృతంగా చర్చించనుంది. ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో నెలకొన్న అభిప్రాయం, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి లభించిన మద్దతు తదితర అంశాలపై చర్చించి భవిష్యత్తులో రాజకీయంగా అనుసరించాల్సిన వ్యూహాలపై నిర్ణయం తీసుకోనుంది. అలాగే గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం రూపొందించిన పాలసీని మంత్రివర్గం ఆమోదించనుంది. మరోవైపు తెలంగాణ రైజింగ్ సమ్మిట్%-%2025, డిసెంబర్ 8న ప్రజాప్రభుత్వం రెండో వార్షికోత్సవం, డిసెంబర్ 9న తెలంగాణ రైజింగ్%-%2047 పాలసీ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించిన నేపథ్యంలో వాటి నిర్వహణ తీరుతెన్నులపై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఈ నెల 17న కేబినెట్ భేటీ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చేపట్టాల్సిన చర్యలు, కోర్టు కేసు పూర్వాపరాలు-ప్రస్తుత స్థితిని వివరిస్తూ సవివరమైన నోట్ రూపొందించాల్సిందిగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖను సీఎస్ కె.రామకృష్ణారావు ఇప్పటికే ఆదేశించారు. ఈ నెల 12న పీఆర్‌ఆర్‌డీ శాఖ ఉన్నతాధికారులతో సీఎస్ ప్రత్యేకంగా సమావేశమైన సందర్భంగా ఈ ఎన్నికల ప్రస్తుత పరిస్థితి, పీఆర్ శాఖాపరంగా సంసిద్ధత తదితర అంశాలపై సీఎస్ ఆరా తీశారు. రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు 89వ జయంతిని పురస్కరించుకుని రామోజీ ఎక్సలెన్స్ అవార్డులు-2025 ప్రదానోత్సవం హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. రామోజీ ఫిల్మ్ సిటీని రాష్ట్రానికి 'నాలుగో అద్భుతం'గా అభివర్ణిస్తూ ప్రశంసలు కురిపించారు. ఈ వేడుకలో రామోజీరావు దార్శనికతను, ఆయన సేవలను ప్రముఖులు స్మరించుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. ఆయనతో పాటు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ మహేశ్ వర్మ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, రామ్ మోహన్ నాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ తదితర రాజకీయ, పారిశ్రామిక, సినీ రంగ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రామోజీ గ్రూప్ సంస్థలు తెలంగాణకు గర్వకారణమని కొనియాడారు. "హైదరాబాద్‌కు చారిత్రకంగా చార్మినార్, గోల్కొండ కోట వంటి అద్భుతాలు ఉన్నాయి. ఆధునిక యుగంలో హైటెక్ సిటీ మరో అద్భుతంగా నిలిచింది. ఇప్పుడు వాటి సరసన రామోజీ ఫిల్మ్ సిటీ నాలుగో అద్భుతంగా చేరింది. ఇది తెలంగాణకు దక్కిన గొప్ప ఆస్తి" అని ఆయన పేర్కొన్నారు. రామోజీ స్ఫూర్తిని కొనసాగిస్తూ ఈ అవార్డులను ఏర్పాటు చేసిన వారి కుటుంబ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.తెలుగు సినిమా పరిశ్రమ ఎదుగుదలలో రామోజీ ఫిల్మ్ సిటీ పోషించిన పాత్రను రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఒకప్పుడు నంది అవార్డులతో పరిమితమైన తెలుగు సినిమా, నేడు ఆస్కార్ స్థాయికి చేరిందంటే అందుకు రామోజీ ఫిల్మ్ సిటీ, ఇక్కడి స్టూడియోలు అందించిన చేయూత ఎంతో ఉంది" అని వివరించారు.ఈనాడు పత్రిక 50 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భాన్ని గుర్తుచేస్తూ, రామోజీరావు తెలుగు ప్రజల దినచర్యలో భాగమైపోయారని అన్నారు. "ప్రతిరోజూ ఉదయం ఈనాడు చదవడం, రాత్రి ఈటీవీ వార్తలు చూడటాన్ని ఆయన ఒక అలవాటుగా మార్చారు. ఇది రాజకీయ నాయకులకు సైతం ఒక వ్యసనంగా మారింది" అని తెలిపారు. తాను కూడా రోజూ ఈనాడు చదువుతానని, రాత్రి 9 గంటలకు ఈటీవీ వార్తలు చూస్తానని సీఎం తన వ్యక్తిగత అనుభవాన్ని పంచుకున్నారు. రామోజీరావు తన జీవితంలో ప్రతి రంగంలో 'నెంబర్ వన్'గా నిలవడానికి రోజుకు 18 గంటలు శ్రమించారని, ఆయన స్ఫూర్తి అందరికీ ఆదర్శమని రేవంత్ రెడ్డి కొనియాడారు

# వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతం అవుతుంది

సహకారంతో వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 17 నెలల్లో ఉక్కు పరిశ్రమకు రూ.15 వేల కోట్ల సాయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించినట్లు తెలిపింది. ఇక ఓవరాల్ కెపాసిటీ యుటిలైజేషన్‌ను 17 నెలల్లో 48 నుంచి 79 శాతానికి పెంచినట్లు సోదాహరణగా వివరించింది. దేశంలో మరే పబ్లిక్ సెక్టార్ కంపెనీకీ ఇవ్వని స్థాయిలో ప్రభుత్వాలు ఈ ఆర్థిక సాయం అందించినట్లు ప్రకటించింది.విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ యాజమాన్యం ఇటీవల ఒక సర్క్యులర్ జారీ చేసింది. ఇది కార్మికుల్లో ఆందోళనకు కారణమైనట్లు తెలుస్తోంది. ఉత్పత్తికి అనుగుణంగానే జీతాలు చెల్లిస్తామని ఆ సర్క్యులర్‌లో యాజమాన్యం పేర్కొన్నట్లు కార్మిక సంఘాలు చెబుతున్నాయి. దీని వల్ల నష్టపోతామని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. దాంతో తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు(సోమవారం) ఉక్కు కార్యాలయం ముట్టడికి కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేసేది లేదని సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. తాజాగా విశాఖ ఉక్కు యాజమాన్యం తీసుకొచ్చిన ఆదేశాలతో ప్రస్తుతం ఈ వివాదం రేగింది. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో తమందరికీ యాజమాన్యం పూర్తి జీతాలు అందజేసిందని కార్మిక సంఘాలు చెబుతున్నాయి.నవంబర్ నుంచి మాత్రం అందుకు భిన్నంగా జీతాలు చెల్లింపు ఉంటుందని యాజమాన్యం చెబుతోందని కార్మిక సంఘాలు అంటున్నాయి. ఉత్పత్తికి అనుగుణంగానే జీతాల చెల్లింపులు ఉంటాయని సంస్థ జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేయడంపై వారంతా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. నిర్ణీత లక్ష్యానికి అనుగుణంగా 100 శాతం ఉత్పత్తి జరిగితేనే 100 శాతం జీతాలు ఇస్తామని యాజమాన్యం ఉత్తర్వుల్లో పేర్కొందని చెబుతున్నారు.దాని వల్ల తాము నష్టపోవాల్సి వస్తుందని వాపోతున్నారు కార్మికులు. ముడి పదార్థాలు సరిగ్గా అందుబాటులో లేవని.. తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. దీని వల్ల లక్షిత ఉత్పత్తి సాధించడం సాధ్యం కావడం లేదని చెబుతున్నారు. ముడి సరకు అందుబాటులో ఉండి.. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఉంటే.. ఉత్పత్తి సాధ్యమవుతుందని కార్మిక సంఘాలు స్పష్టం చేస్తున్నాయి. అలాంటి వేళ.. ప్రభుత్వం విశాఖ ఉక్కుపై కీలక ప్రకటన చేసినట్లు తెలుస్తోంది.రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు, అక్షర యోధుడు స్వర్గీయ రామోజీరావు.. ప్రజల పక్షాన నిలిచి పోరాడిన ఒక గొప్ప యోధుడని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. హైదరాబాద్‌లో ఆదివారం ఘనంగా జరిగిన 'రామోజీ ఎక్సలెన్స్ జాతీయ అవార్డుల ప్రదానోత్సవం-2025' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నమ్మిన సిద్ధాంతం కోసం, విలువల కోసం చివరి శ్వాస వరకు పోరాడిన రామోజీరావు సేవలు చిరస్మరణీయమని చంద్రబాబు పేర్కొన్నారు. ఆయన ఏర్పాటు చేసిన వ్యవస్థలు శాశ్వతంగా నిలిచి ఉంటాయని, ఆయన స్ఫూర్తి ఎందరికో ఆదర్శమని అన్నారు.

# 2014-19 మధ్యలో లక్షకోట్లు పెట్టుబడులు వస్తాయి

లక్షల ఉద్యోగాలు వస్తాయని యువతకి లేని పోని ఆశలు పెట్టి నమ్మించి మోసం చేశారు.మా ప్రభుత్వంలో సదస్సు నిర్వహించాం. కానీ పారదర్శంగా ఎంవోయూలు కుదుర్చుకోవాలని వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సీఐఐ సదస్సులో కొత్తగా ఏం తీసుకొచ్చారో క్లారిటీ ఇవ్వలేకపోయారు. వైఎస్ జగన్ హాయంలో 2023లో గ్లోబల్ ఇన్వెస్టర్ సదస్సు జరిగింది. వైఎస్ జగన్ హయాంలో కుదుర్చుకున్న సంస్థలతో చంద్రబాబు మళ్లీ ఒప్పందాలు చేసుకుంటున్నారు. వైఎస్సార్‌సీపీ పాలనలో పారిశ్రామిక వేత్తలు బెదిరిపోయారని చంద్రబాబు చెప్పారు. వైఎస్సార్‌సీపీ పాలనలో బెదిరిపోయిన పారిశ్రామిక వేత్తలు ఎవరో చెప్పాలి. నాడు జరిగిన పారిశ్రామిక వేత్తల సమావేశంలో వైఎస్ జగన్‌తో పాటు ముకేష్ అంబానీ, అదానీ, దాల్మియా నవీన్ జిందాల్, ఒబెరిస్ సంజయ్ బంగర్, భజంక, బీవీఆర్ మోహన్ రెడ్డి,జీఎంఆర్ వంటి పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలు వేదికపై కూర్చున్నారు. కానీ ఇవాళ సీఎం చంద్రబాబుతో వేదికపై రాష్ట్ర కేబినెట్ మంత్రులు కూర్చున్నారు. దీనీ ద్వారా పారిశ్రామిక వేత్తలకు వైఎస్ జగన్ మీద నమ్మకం ఉన్నట్టా, చంద్రబాబు మీద నమ్మకం ఉన్నట్టా. తండ్రీకొడుకులు ఒకరు ఒకరు తబలా కొట్టుకోవడానికి వందల కోట్లు ఖర్చు చేశారు. రెన్యూ సంస్థ 2022 ఏడాదిలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదిరింది. పాత సినిమాకు చంద్రబాబు కొత్త పేరు పెట్టారు. చంద్రబాబు పారిశ్రామిక వేత్తలను బెదిరించి అబద్ధాలు చెప్పించారు. లులు ఛైర్మన్ చంద్రబాబు ఆస్థాన విద్వాంసుడు. ఏ సదస్సు జరిగిన లులు అధినేత కనిపిస్తారు. లులు సంస్థ పేరు 2014 నుంచి చెపుతున్నారు. ఇప్పటికి కనీసం ఒక బిల్డింగ్ కూడా కట్టలేదు. మా హయాంలో వచ్చిన ఇనార్బిట్ మాల్ ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. వైఎస్ జగన్ కట్టిన పోర్టులను చంద్రబాబు తన ఖాతాలో వేసుకుంటున్నారు. కరణ్ అదానీ గూగుల్ డేటా సెంటర్ ఎవరి హయాంలో వచ్చిందో చెప్పారు. సముద్రతీరంలో వైఎస్ జగన్ పోర్టులు కడితే.. మీరు బికినీ పెస్టివల్ ఎలా నిర్వహించాలని ఆలోచించారు.స్టీల్ ప్లాంట్ కోసం అడిగితే జర్నలిస్ట్ మీద చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రెస్టేషన్ చూస్తే స్టీల్ ప్లాంట్‌ను ఏదొకటి చేసేలా ఉన్నారు. ప్రొడక్షన్ బట్టి జీతం ఇస్తామని సర్క్యులర్ ప్రవేశ పెడతారా. దేశంలో ఎక్కడైనా ఇటు వంటి పరిస్థితి ఉందా. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత స్టీల్ ప్లాంట్ లో 5000 మందికి పైగా ఉద్యోగులను తొలగించారు. ఉన్న ఉద్యోగులను కాపాడలేని మీరు, రానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తారా.? వైఎస్ జగన్ పాలనలో 13 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులకు ఒప్పందం కుదిరింది కాబట్టి, చంద్రబాబు 13 లక్షల కోట్ల పెట్టుబడులు అని లెక్కలు చెప్పారని ధ్వజమెత్తారు. విఘాతం కలిగినప్పుడు కోర్టులను ఆశ్రయించే అవకాశం ఇచ్చింది మన రాజ్యాంగమే. ఈ నేపథ్యంలో న్యాయ, సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు మనందరం కట్టుబడి ఉండాలి. సమానత్వం, మహిళా సాధికారత దిశగా దేశం పురోగమిస్తోందని, అన్ని రంగాల్లో మహిళలు గొప్పగా రాణిస్తున్నారని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ అన్నారు. న్యాయ వ్యవస్థలోకి వచ్చే మహిళల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని, కింది స్థాయి న్యాయ వ్యవస్థలో మహిళా న్యాయాధికారుల సంఖ్య 60-70 ఉండటం సమానత్వానికి, మహిళా సాధికారతకు నిదర్శనమన్నారు. ఇది దేశ ప్రగతికి శుభ సూచకమని.. దేశ ఆర్థిక, సామాజిక, రాజకీయ పురోగతిని సైతం సూచిస్తోందని ఆయన తెలిపారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఆదివారం విజయవాడలో ఓ కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జస్టిస్ గవాయ్ ప్రధానోపన్యాసం చేశారు. ప్రజలకు తమ హక్కులపై అవగాహన ఉన్నప్పుడే వాటిని పొందడం సాధ్యమవుతుందని చెప్పారు. ప్రాథమిక హక్కులకు భంగం కలిగితే పౌరులు న్యాయం కోసం కోర్టులను ఆశ్రయించే గొప్ప అవకాశాన్ని రాజ్యాంగం కల్పించిందన్నారు. రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభకు అప్పగించే సమయంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మాట్లాడిన మాటలు ప్రతి న్యాయ విద్యార్థికి కంఠోపాఠం కావాలని తెలిపారు. అంబేడ్కర్ రాజ్యాంగాన్ని ఓ స్థిర పత్రంలా చూడలేదని.. పరిస్థితులు, సమాజ మార్పులకు అనుగుణంగా మారుతూ ఉండాలని ఆకాంక్షించారన్నారు. అందులో భాగంగానే మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మన భారత రాజ్యాంగానికి సవరణలు చేస్తూ వస్తున్నామని, అంబేద్కర్ సైతం ఇదే ఆశించారని తెలిపారు.

# అన్నదాత సుఖీభవ నిధుల విడుదల తేదీ ఖరారు

అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం నిధుల విడుదలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో అన్నదాత సుఖీభవ నిధుల విడుదల తేదీని ఖరారు చేశారు. ఈనెల 19వ సీఎం చంద్రబాబు నాయుడు కడప జిల్లా కమలాపురంలో నిర్వహించే కార్యక్రమంలో ఈ నిధులను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. అదేరోజు కేంద్ర ప్రభుత్వం కూడా పీఎం కిసాన్ నిధులు విడుదల చేయనుంది. దీంతో అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో కేంద్రం నుంచి రూ.2వేలు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5 వేలు..మొత్తం రూ.7 వేలు జమ కానున్నాయి. అన్నదాత సుఖీభవ రెండవ విడతలో 46,62,904 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ఖాతాల్లో రూ.3077.77 కోట్లను జమ చేయనున్నాయి. అర్హులైన రైతులు మరణిస్తే.. వారివారసులకు డెత్ మ్యూటేషన్ చేసి పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం రెండో విడత అమలుపై వ్యవసాయ శాఖ అధికారులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమీక్ష నిర్వహించారు. టెలీ కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్, అన్ని జిల్లాల వ్యవసాయ శాఖ జేడీలకు మంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ నెల 19న 'అన్నదాత సుఖీభవ' పథకం అమలుకు ప్రభుత్వం సన్నద్ధమవుతున్న విషయం తెలిసిందే. అదే రోజు పీఎం కిసాన్ పథకం కింద నిధులను కేంద్రం విడుదల చేయనుంది.ఈ నెల 19న వైయస్సార్ జిల్లా కమలాపురం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి రైతుల ఖాతాల్లో నిధులను జమ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే.. అర్హులైన రైతులు చనిపోయిన పక్షంలో వారి వారసులకు డెత్ మ్యూటేషన్ చేసి ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఎన్‌పీసీఏలో ఇన్ యాక్టివ్‌గా ఉన్న ఖాతాలను యాక్టివేట్ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అన్నదాత సుఖీభవ పథకం అర్హత ఉన్నవారు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే విధానాన్ని సులభతరం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.అన్నదాత సుఖీభవ పథకం కింద రెండో విడత 46,62,904 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ విడతలో రాష్ట్రం వాటా రూ.5 వేలు, కేంద్రం వాటా రూ.2 వేలు మొత్తం రూ .7 వేలు అన్నదాత సుఖీభవ నిధులు రైతుల ఖాతాల్లోకి జమకానున్నాయి.

# 'ముస్లింలీగ్-మావోయిస్టు కాంగ్రెస్'ను తిరస్కరించారు

బుద్ధి చెప్పారని అన్నారు. కులవాదం అనే విషాన్ని చిమ్మిన ప్రతిపక్షా నికి కర్రుకాల్చి వాత పెట్టారని వ్యాఖ్యానించారు. గుజరాత్‌లోని సూరత్‌లో శనివారం బిహారీలు నిర్వహించిన కార్యక్రమంలో మోదీ పాల్గొన్నారు. బిహార్ ఎన్నికల్లో అసెంబ్లీ ఎన్డీయే విజయం సాధించినందుకు బిహారీలు మోదీని ఘనంగా సత్కరించారు.కాంగ్రెస్ యువరాజు (రాహుల్ గాంధీ) చర్యలను చూసి ఆ పార్టీలోని సీనియర్ నాయకులు బాధపడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్‌కు దశాబ్దకాలంగా ఎన్నికల్లో వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయని, ఇకనైనా ఆత్మపరిశీలన చేసుకోవాలని ఆ పార్టీ నాయకత్వానికి సూచించారు. కాంగ్రెస్‌ను కాపాడుకోవడం ఇక కష్టమేనని పార్టీ నాయకులే అంటున్నారని గుర్తుచేశారు. దాదాపు 60 ఏళ్లు దేశాన్ని పాలించిన పార్టీకి ఈ దుస్థితి ఎందుకు వచ్చిందో ఆలోచించాలని చెప్పారు.

అక్రమాలను అడ్డుకోవడానికే వక్ఫ్ చట్టం

బిహార్‌లో ఎన్డీయే ఘన విజయానికి ఎం.వై.(మహిళలు, యువత) అంశమే కారణమని ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు. నేరాలు చేసి, జైలుకు వెళ్లి బయటకు వచ్చిన కొందరు నేతలు కుల రాజకీయాలతో ఎన్నికల్లో నెగ్గాలని ఆరాటపడ్డారని విమర్శించారు. వారి ఆటలు సాగలేదని, జనం వారి కుట్రలను తిప్పికొట్టారని ప్రశంసించారు. దేశానికి ఇదొక శుభసూచకమని పేర్కొన్నారు. బిహార్‌లో అన్ని వర్గాల ప్రజలూ ఎన్డీయేకు అండగా నిలిచారని తెలిపారు. అధికార, విపక్ష కూటముల మధ్య 10 శాతం ఓట్ల తేడా ఉందన్నారు. బిహార్‌లో 38 నియోజకవర్గాల్లో దళితుల ప్రాబల్యం అధికంగా ఉండగా, అందులో 34 స్థానాలు ఎన్డీయే గెల్చుకుందని వివరించారు దళితులు విపక్షాన్ని తిరస్కరించారని చెప్పారు. బిహార్‌లో భూములను, ఇళ్లను చట్టవిరుద్ధంగా ఆక్రమించి అవి వక్ఫ్ ఆస్తులు అంటున్నారని ప్రధానమంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు. తమిళనాడులో వేలాది సంవత్సరాల చరిత్ర కలిగిన గ్రామాలు వక్ఫ్ ఆస్తులు ఎలా అవుతాయో చెప్పాలని ప్రశ్నించారు. ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికే వక్ఫ్ చట్టం తీసుకొచ్చామని వివరించారు. అధికారంలోకి వస్తే వక్ఫ్ చట్టాన్ని అమలు కానివ్వబోమని ప్రతిపక్షాలు ప్రకటించాయని, అయినా బిహార్ ఓటర్లు పట్టించుకోలేదని అన్నారు. బిహార్‌లో ఓటమికి కారణాలు చెప్పలేకపోతున్న కాంగ్రెస్ పార్టీ ఈవీఎంలపై, ఎన్నికల సంఘంపై నిందలు వేస్తోందని ధ్వజమెత్తారు. ఇలాంటి నిందలతో ఎక్కువ రోజులు కార్యకర్తలను మభ్యపెట్టలేరని హితవు పలికారు. రవిని అరెస్ట్ చేసినట్టు తెలిపారు. కొత్త టెక్నాలజీ ఉపయోగించి రవి సినిమాలు అప్‌లోడ్ చేసేవాడు. పైరసీలో సినిమాలు చూసే వాళ్లపై నిఘా పెట్టినట్టు సజ్జనార్ స్పష్టం చేశారు.

# పోలీసు వారి హెచ్చరిక

**యర్రగొండపాలెం నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ప్రకాశం జిల్లా ఐపీఎస్ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు వాహనదారులకు విజ్ఞప్తి రోడ్డు ప్రమాదాల్లో తల గాయాల వల్ల ఎక్కువ మంది మరణిస్తున్నారు. హెల్మెట్ వాడితే ప్రమాదం సమయంలో ప్రాణాపాయం తగ్గుతుంది.డ్రైవర్ మాత్రమే కాదు, వెనుక సీట్లో కూర్చున్నవారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. ఐ ఎస్ ఐ మార్గదర్శకాలున్న హెల్మెట్లను మాత్రమే వాడాలి, చిన్ స్ట్రాప్ తప్పక బిగించాలి. హెల్మెట్ ప్రమాదాల నుండే కాకుండా దుమ్ము, ధూళి, పురుగుల నుండి కంటికి రక్షణ ఇస్తుంది. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం చట్ట విరుద్ధం. రూ 1000 జరిమానా విధించబడుతుంది. హెల్మెట్ లేని ప్రయాణం వలన సంవత్సరానికి సగటున 3400 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రమాదాల వలన అంగ వైకల్యం కానీ చనిపోవడం కానీ జరగడం వలన మీ కుటుంబ సభ్యులను ఒంటరి చేసి తీరని వ్యధని మిగిలిస్తున్నారు. మోటార్ వాహన చట్టం ( యం వి ఐ యాక్ట్) నియమ నిబంధనలను పాటిస్తూ, మీ ప్రాణాలు, ప్రజల ప్రాణాలను కాపాడండి.

# గొలుగొండ పేటలో లైబ్రరీ ప్రారంభం






**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల పెద్ద గొలుగొండపేట గ్రామంలో గల ఎంపీపీ స్కూల్లో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఎస్సై వై తార్కేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన మైత్రి లైబ్రరీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ని ప్రారంభించారు ఈ కార్యక్రమానికి నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ విచ్చేసి ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో యువత ముందుకు వచ్చి గ్రంథాలయం ఏర్పాటు చేయడం మంచి పరిణామము అని ముఖ్యంగా గ్రంథాలయ ఉద్యమం ద్వారా యువత చెడు మార్గాలలోకి మరియు చెడు వ్యసనాల బారిన పడకుండా ఉండడానికి దోహదపడుతుందని యువతను మంచి మార్గంలో నడిపిస్తున్న ఎస్సైను అభినందించారు ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్టు చైర్మన్ కరక సత్యనారాయణ నాతవరం మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గం ఇన్చార్జ్ రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన వీర సూర్య చంద్ర ఎంఈఓ బ్రహ్మాజీ ఎంఈఓ 2 కామిరెడ్డి వరహాలు బాబు ఎంపీడీవో ఎంఎస్ శ్రీనివాస్ నర్సీపట్నం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వెలగా వెంకట కృష్ణారావు నాతవరం కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ అప్పిరెడ్డి మాణిక్యం పీకే గూడెం కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ అంకం రెడ్డి సన్యాసియా గొంప చిట్టిబాబు మిరపల దొరబాబు తమరాన సత్తిబాబు జనసేన నాయకులు అల్లాడ సురేష్ పంచాడ హరినాథ్ మాకిరెడ్డి రమణ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం

ఈవారం దాత సమ్మిత వీర వెంకట సత్యనారాయణ (వీరబాబు)



**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆశీస్సులతో దాతల సహకారంతో ప్రతి సోమవారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ఈసోమవారం ఆర్థిక సహాయం అందించిన దాత కిర్లంపూడి మండలం సోమవరం గ్రామానికి చెందిన సమ్మిట వీర వెంకట సత్యనారాయణ(వీరబాబు) ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఉచిత అన్నా క్యాంటీన్ కు ముఖ్యఅతిథిగా రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు హాజరై అన్న క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా ఎస్వీఎస్ మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చేందుకే టిడిపి ఆవిర్భవించిందని 44 సంవత్సరాలుగా ప్రజలకు అన్ని విధాల అండగా ఉందని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో నాలుగున్నర సంవత్సరాలుగా ఉచిత అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని జగ్గంపేటలో ప్రభుత్వ అన్న క్యాంటీన్ భవనం పూర్తయిందని తొందరలోనే అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, సోమవరం గ్రామ టిడిపి అధ్యక్షులు మంచి కంటి శ్రీను, గంగిరెడ్ల దొరబాబు, దాపర్తి సీతారామయ్య, యల్లమిల్లి సీఎం, దేగల సత్తిబాబు, నండ్ల చిరంజీవి, బద్దిసురేష్, సాంబత్తుల చంద్రశేఖర్, ఎండి రాజా, మారిశెట్టి గంగ, ఎస్ వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ పద్మ మృతి.



**జి.మాడుగుల, నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** మండల పరిషత్ మాజీ అధ్యక్షులు కొర్ర పద్మ అధికరక్త పోటుతో చికిత్స పొందుతూ వైజాగ్ కే జి హెచ్ లో సోమవారం మృతిచెందారు. ఈమె గడుతురు ఎంపీటీసీ గా స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి టీడీపీ లో చేరారు. అనూహ్యంగా ఎంపీపీ పదవి చేపట్టి, తర్వాత ఒప్పందం మేరకు ఎంపీపీ గా రెండున్నర ఏళ్ళు కొనసాగిరాజీనామా చేశారు. గత కొంత కాలంగా గడుతురు పంచాయతీ గానుగు రోలు ఇంటిలోనే ఉంటూన్న ఈమెకు అధికరక్తపోటు రావడంతో ఆదివారం వైజాగ్ కేజీహెచ్ కు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి ఒంటి గంట సమయంలో మృతి చెందినట్టు భర్త కొండబాబు తెలిపారు. ఈమెకు ముగ్గురు పిల్లలు భర్త ఉన్నారు. మంగళవారం మృతదేహాన్ని స్వగ్రామమైన గానుగు రోలు లో అంత్యక్రియలు చేయనున్నట్టు భర్త కొండబాబు తెలిపారు.పద్మ మృతికి మండల తెదేపా నాయకులు కొండలరావు, చిరంజీవి,కళ్యాణ్, చిట్టిబాబు, ఎంపీపీ అప్పల రాజు తదితరులు సంతాపం తెలిపారు.

## రాజేంద్రపాలెం పాఠశాలలో ఫుడ్ పాయిజన్ పై హెచ్ఎం తీరు హాస్యాస్పదం


భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరు జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ




**కొయ్యూరు అల్లూరు జిల్లా నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** రాజేంద్రపాలెం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ సంఘటన పై పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ తీరు హాస్యాస్పదంగా ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరు జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ అన్నారు. సోమవారం రాజేంద్రపాలెం ఆశ్రమ పాఠశాలను సిపిఐ పార్టీ బృందం సందర్శించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులపై నమ్మకంతో సుదూర ప్రాంతాల నుండి విద్యార్థులను చేర్పిస్తుంటారని కానీ సిబ్బంది నిర్లక్ష్యంతో ఇలాంటి ఫుడ్ పాయిజన్లు జరగడం చూస్తే పాఠశాలల్లో విద్యార్థులను జాయిన్ చేసేందుకు తల్లిదండ్రులు వెనుకంజ వేస్తారని అన్నారు. ఫుడ్ పాయిజన్ జరిగిన సంఘటనపై స్థానిక ప్రధానోపాధ్యాయులు గోపాలతో మాట్లాడగా తల్లిదండ్రులు తమ ఇండ్ల నుండి తీసుకొచ్చే తిని బండారాల కారణంగానే ఫుడ్ పాయిజన్ జరిగి ఉండవచ్చని అన్నారని సత్యనారాయణ తెలిపారు. వాస్తవానికి తల్లిదండ్రులు సుదూర ప్రాంతాల నుండి వస్తుంటారని అక్కడ తయారుచేసిన భోజనాలు కూరలు తీసుకురారని తినేందుకు చిరు తినుబండారాలు మాత్రమే తీసుకొస్తారని తెలిపారు. పాఠశాలలో ఇటువంటి సంఘటనలు జరగడానికి ఉన్నతాధికారులు పర్యవేక్షణ లోపమే ప్రధాన కారణమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పాఠశాలల తీరుపై నిరంతరం పర్యవేక్షణ ఉంచినట్లయితే ఇలాంటి ఫుడ్ పాయిజన్ సంఘటనలు చోటు చేసుకోవాలని ఆయన అన్నారు.

## గిరిజన సమైక్య ద్వితీయ మహాసభను విజయవంతం చేయాలి

గిరిజన సమైక్య మండల కార్యదర్శి పోటుకూరి దార మల్లేష్




**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** నేడు అల్లూరి జిల్లా మారేడుమిల్లి లో జరిగే గిరిజన సమైక్య ద్వితీయ మహాసభలను విజయవంతం చేయాలని మండల గిరిజన సమైక్య కార్యదర్శి పోటుకూరి దార మల్లేష్ కోరారు. సోమవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో దార మల్లేష్ మాట్లాడుతూ మారేడుమిల్లి వర్తక సంఘం భవనంలో గిరిజన సమైక్య సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శి అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. కావున మండల నుండి అత్యధిక స్థాయిలో ప్రజలు ఈ సమావేశానికి తరలి రావాలని కోరారు

# గిరిజన విద్యార్థులపై ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యమా ?

జిల్లా యంత్రాంగం మొద్దు నిద్ర వీడాలి !

అధికారులపై మండిపడ్డ వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు పాడేరు శాసన సభ్యులు మత్స్య రాస విశ్వేశ్వర రాజు







**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలం రాజేంద్ర పాలెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వల్ల 22 మంది బాలికలు అస్వస్థతకు గురయ్యారన్న విషయం తెలుసుకున్న శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు సోమవారం రాజేంద్రపాలెం ఆశ్రమ పాఠశాలను హుటాహుటిన సందర్శించి అస్వస్థతకు గురైన విద్యార్థినులను పరామర్శించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్ ను నిర్వీర్యం చేసి అంధకారంలో నెడుతూ పరిపాలన చెయ్యడం దుర్మార్గమైన చర్య, అని గత నెలలో కురుపాం నియోజకవర్గం గిరిజన ఆశ్రమ పాఠశాలలో సుమారు 120 మంది విద్యారులు అస్వస్థతకు గురై 5 గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయి కళ్ళు తెరవకముందే ఇటీవల గూడెం కొత్త వీధి మండలం జర్రెల గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వల్ల సుమారు 50 మంది విద్యర్థులు ఆసుపత్రి పాలై వారి ఆరోగ్యం మెరుగుకుండానే నిన్న రాత్రి కొయ్యూరు మండలం రాజేంద్ర పాలెం ఆశ్రమ పాఠశాలలో సుమారు 22 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడం చాలా దారుణమని అన్నారు, ఇలాంటి వరుస సంఘటనలు జరగడం వల్ల విద్యార్థుల తల్లి తండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలంటేనే తీవ్ర భయాందోళనతో మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఎమ్మెల్యే అన్నారు, ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పనుండి రాష్ట్ర ప్రజలకు గుడికి వెళ్లినా. బడికి వెళ్లినా తమ మాన ప్రాణాలకు భద్రత కల్పించలేని దుస్థితిలో ఈ కూటమి ప్రభుత్వం పరిపాలన చేస్తుందని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు స్థానిక ఎంపీపీ బడుగు రమేష్, వైస్ ఎంపీపీ అంబటి నుకాలమ్మ, మండల పార్టీ అధ్యక్షులు బిడిజన అప్పారావు, మాజీ పార్టీ మండల అధ్యక్షులు జల్లి బాబులు, మాజీ సర్పంచ్ , మాజీ పీఏసీఎస్ చైర్మన్ సమర్ల సూరిబాబు, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు ముసలి నాయుడు, సర్పంచ్ లు రాజు, చందర్ రావు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అచ్యుత్, పార్టీ నాయకులు రామ్మూర్తి, కోడా రాజబాబు, కాకర బాలరాజు, వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఇర్రిపాక శివ కేశవుల క్షేత్రంలో మహా పంచామృతాభిషేకం

# నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతులు



వేలాదిగా హాజరైన భక్తులు స్వహస్తాలతో శివకేశవులకు ఏలేరు నదీ జలాలతో శివ కేశవులకు అభిషేకం





**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ఆఖరి సోమవారం జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలోని ఏలేరు నది తీరాన వేయించేసి ఉన్న శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి, వేంచేసి ఉన్న శివకేశవుల దేవస్థానం నందు పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకుని ఆఖరి కార్తీక సోమవారం ఉదయం 6 గంటల నుండి ఉదయం 11 గంటల వరకు శివ కేశవులు ఇరువురికి ఏకకాలంలో పంచామృతాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు, ఆలయ ధర్మకర్త జ్యోతుల నెహ్రూ మణి దంపతులు చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం వేలాదిగా విచ్చేసిన భక్తులు తమ స్వహస్తాలతో ఈ అభిషేకం ఒక వెయ్యి 108 బిందెల ఏలేరు నదీ జలాల తో జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ కార్తీక సోమవారం శివ కేశవులకు పంచామృత అభిషేకం 1108 బిందెలతో ఏలేరు జలాల అభిషేకం నిర్వహిస్తున్నామని ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న కోటిలింగేశ్వరుడు, ప్రసన్న వెంకటేశ్వర స్వామి కలిసిన ఈ క్షేత్రం శివ కేశవుల క్షేత్రంగా విరాజిల్లుతుందని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా పంచామృతాభిషేకం నిర్వహించామని జగ్గంపేట నియోజకవర్గం ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని ఈ కార్యక్రమం నిర్వహించామని అదేవిధంగా ఆ శివకేశవ ఆశీస్సులతో నియోజవర్గం అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలని కోరుకున్నామని ఆ భగవంతుని ఆశీస్సులతో నియోజకవర్గం ఆ దిశగా అడుగులు వేస్తుందని అదేవిధంగా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగాలను కూడా అభిషేకించుకున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల లక్ష్మీదేవి, తోట సర్వారాయుడు సునీత దంపతులు, ఎస్ వి ఎస్ అప్పలరాజు దంపతులు, జీను మణిబాబు దంపతులు, వీరం రెడ్డి కాశి బాబు, కొత్త కొండబాబు, తోట రవి, తోట గాంధీ, పైడిపాల సూరిబాబు, భూపాలపట్నం ప్రసాద్, పాలచర్ల నాగేంద్ర చౌదరి, బస్వా చినబాబు, జ్యోతుల నాగబాబు, జ్యోతుల సత్యమూర్తి, సుంకవిల్లి రాజు, వేలాదిక భక్తులు పాల్గొన్నారు.

# దగ్గుబాటి పురందేశ్వరిని ఎంపీగా గెలిపించడం దౌర్భాగ్యం..

-రాజమండ్రి కి ఒక్క పరిశ్రమ తేలేకపోతున్నారు..

-డిసిసి అధ్యక్షుడు టీకే విశ్వేశ్వర్ రెడ్డి ఆగ్రహం




**రాజమహేంద్రవరం నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** విశాఖపట్నం కేంద్రంగా ఈనెల 14, 15 తేదీల్లో సీఐఐ భాగస్వామ్య సదస్సు జరగడం చాలా సంతోషమని తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్ 13 లక్షల కోట్ల విలువైన 613 వివిధ కంపెనీలు, పారిశ్రామికవేత్తలతో పరిశ్రమల స్థాపనకు ఒప్పందం కుదుర్చుకున్నారని తెలిపారు. అయితే రాజమహేంద్రవరం ఎంపీగా దగ్గుబాటి పురందరేశ్వరిని గెలిపించుకోవడం ఇక్కడి ప్రజల దౌర్భాగ్యంగా కనిపిస్తోందని విమర్శించారు. ఆమె స్వయానా సీఎం చంద్రబాబుకు, ఐటీ మంత్రి నారా లోకేష్ కు బంధువే అయినప్పటికీ ఎటువంటి ఫలితాలు సాధించలేక పోతున్నారని విమర్శించారు. ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నప్పటికీ రాజమండ్రి కి ఒక్క రూపాయి కూడా తేలేకపోయారని ఎద్దేవా చేశారు. నిరంతరం గోదావరి నీరు, మంచి ఎయిర్ పోర్ట్ , రైల్వే స్టేషన్, అతి సమీపంలో కాకినాడ వద్ద ఓడలరేవు, మంచి మెట్ట ప్రాంతం ఇలా పరిశ్రమల స్థాపనకు అన్ని అనుకూల పరిస్థితులు ఉన్నప్పటికీ పరిశ్రమల స్థాపనకు, యువతకు ఉపాధి కల్పించడానికి ఒక ముందడుగు కూడా పడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడో 70 సంవత్సరాల క్రితం స్థాపించిన ఏపీ పేపర్ మిల్లు తప్ప ఇక్కడ ఒక పెద్ద పరిశ్రమ కూడా కంటికి కనిపించడం లేదని వ్యాఖ్యానించారు. దానివల్ల తీవ్రమైన కాలుష్యం ఎదురవుతున్నప్పటికీ ప్రజలు భరించి అలాగే కొనసాగిస్తున్నారని తెలిపారు. అల్యూమినియం ఇండస్ట్రీ అన్నీ మూతపడి చాలాకాలం అయిందన్నారు. ఇంత భారీ స్థాయిలో విశాఖలో సీఐ సదస్సు జరిగినప్పటికీ రాజమండ్రి నగరానికి సంబంధించిన ఒక్క పరిశ్రమ స్థాపనకు కూడా ఎంఓయూ జరగకపోవడం దారుణం అన్నారు. ఇక్కడ కూటమి నాయకులు ఎంతసేపు ఇసుక ర్యాంపులు, గ్రావెల్, మట్టి తరలింపు, డబ్బులు సంపాదన, సెటిల్మెంట్ లతోనే కాలం గడుపుతున్నారని ఆరోపించారు. తాజాగా ఏవి అప్పారావు రోడ్డులో ఒక జర్నలిస్టుకు సంబంధించిన రిజిస్టర్డ్ వీలునామా కలిగిన 288గజాల రెండు కోట్ల 88 లక్షలు విలువైన స్థలాన్ని వైసిపి, టిడిపి, బిజెపి మహిళా నాయకురాలితో కలిసి దోచుకున్నారని ఆరోపించారు. వ్యవహారంపై ప్రభుత్వం సత్వరమే, స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బత్తిన చంద్ర రావు, డాక్టర్ రాజశేఖర్, బర్రె సుబ్రహ్మణ్యం, కిషోర్ కుమార్ జైన్, దేయ్యాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# కేజీహెచ్ లో ఎస్టీ సెల్ తీరు పై అసహనం




వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి అరకు మాజీ ఎంపీ జి మాధవి, జిల్లా పరిషత్ చైర్మన్ జల్లెపల్లి సుభద్ర



**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** మన్యంలో రోజులు నెలలు నిండిన పసిపిల్లలు ఫ్లూ అనే వైరస్ తో చనిపోతున్న రాష్ట్ర ప్రభుత్వం సరైన వైద్యం అందించడం లేదని అరకు మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి ఉమ్మడి విశాఖ జిల్లా చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర విమర్శించారు. ఆదివారం రాత్రి కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కు ఫుడ్ పాయిజన్ జరిగి విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న విద్యార్థులను అరకు మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి, ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న విద్యార్థులను నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికల ఆరోగ్య పరిస్థితులపై వైద్యాధికాలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఇటీవల కాలంలో మన్య ప్రాంతంలో రోజులు నెలలు నిండిన పసిపిల్లలు ఫ్లూ అనే వైరస్ వ్యాప్తి ద్వారా చనిపోతున్న దీనిపై ప్రభుత్వం సరైన వైద్యం అందించడం లేదని విమర్శించారు. ముఖ్యంగా కేజీహెచ్ లో గతంలో ట్రైబల్ సెల్ కు మందులు పూర్తిస్థాయిలో సప్లై ఉండేది కానీ ప్రస్తుతం ఎస్టీ సెల్ తీరు సరిగ్గా లేదని ప్రభుత్వం దీనిపై వెంటనే ప్రభుత్వందృష్టి పెట్టాలని వారు అన్నారు. గిరిజనులు అంటే ఈ ప్రభుత్వానికి చిన్న చూపులా కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్టీ సెల్ లో మందులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచితే గిరిజన ప్రాంతం నుండి వచ్చే రోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ఎస్టీ సెల్ లో ఉద్యోగులు సంఖ్య కూడా పెంచాలని దీంతో గిరిజన ప్రాంతంలో వచ్చే వాళ్లకు సహాయంగా ఉంటుందని వారు అన్నారు. రాజేంద్రపాలెంలో జరిగిన ఫుడ్ పాయిజన్ సంఘటన పునరావృతం కాకుండా పాఠశాల ఉపాధ్యాయులతోనూ వార్డెన్ తో మాట్లాడడం జరిగిందని వారు అన్నారు

# సెంట్రింగ్ యూనిట్ల లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగస్వాములు కావాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్..

32 మంది లబ్ధిదారులకు శిక్షణ సర్టిఫికేట్లు ..

యూనిట్‌ల స్థాపనకు ఆర్థిక సబ్సిడీ

సహాయంపై శాఖలకు సూచనలు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డిఆర్డిఏ) ఆధ్వర్యంలో సెంట్రింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవడానికి శిక్షణ పొందిన 32 మంది లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ అశిష్ సాంగ్వాన్ సోమవారం కలెక్టరేట్ లో సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన లబ్ధిదారులు శిక్షణ పూర్తి చేయడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు పొందేందుకు ముందడుగు వేశారు. సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో శిక్షణ పొందిన లబ్ధిదారులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. “ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం కావడానికి సెంట్రింగ్ సేవలు అత్యంత అవసరమని, శిక్షణ పొందిన మీరు ఈ నిర్మాణ కార్యాచరణలో భాగస్వాములు కావాలన్నారు . ఇది మీ ఉపాధికి మాత్రమే కాదు, జిల్లా గృహ నిర్మాణ పురోగతికి కూడా తోడ్పడుతుంది,” అని ఆయన పేర్కొన్నారు. అలాగే లబ్ధిదారులు తమ యూనిట్లను ఏర్పాటు చేసుకోవడానికి అవసరమైన ఆర్థిక సహాయం ,సబ్సిడీలు అందించేందుకు పరిశ్రమల శాఖ, బ్యాంకులు, డి పి ఆర్ ఓ మధ్య సమన్వయం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అందుకు అవసరమైన సహకారాన్ని డిపిఆర్ఓ అధికారులు వెంటనే అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, లీడ్ బ్యాంక్ మేనేజర్, పరిశ్రమల శాఖ అధికారులు, అదనపు డి పి ఆర్ ఓ డిపిఆర్ఓ విజయలక్ష్మి, డిపిఎం సాయిలు,, ఏపీఎం రాజేందర్, అలాగే లబ్ధిదారులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు ఎంసిపిఐ(యూ)పార్టీ వ్యవస్థాపకులు, అమరజీవి,మాజీ ఎంపీ కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి పేరును నామకరణ చేయాలి

ఈ నెల 19వ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద

జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ఎంసిపిఐ(యు) పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ పిలుపు

**బెల్లంపల్లి నవంబర్ 17(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఎంసిపిఐ(యూ)పార్టీ కార్యాలయంలో సోమవారం జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ...వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి ఎంసిపిఐ(యూ) పార్టీ మాజీ ఎంపీ కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి ఆదర్శాలను త్యాగాలను భవిష్యత్తు తరాలకు అందించాలని ఈ క్రమంలో ఎస్సారెస్పీ రెండవ దశ కాలువకు కామ్రేడ్ బి.ఎన్.రెడ్డి నరసింహారెడ్డి పేరును నామకరణ చేయాలని ఎంసిపిఐ(యూ) పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు.నైజాం రజాకార్ల దోపిడి పీడనలతో అణిచివేయబడి ఉన్న తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి చేసేందుకు అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి నాయకత్వంలో ఎంతో పోరాట పటిమతో గ్రామ స్వరాజ్యాలను ఏర్పాటు చేసి లక్షలాది ఎకరాలను పేదలకు పంచి సర్వం త్యాగం చేసిన త్యాగదనులను వారి ఆదర్శాలను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన గురుపరమైన బాధ్యత పాలకులపై ఉందని కానీ అది విమర్శించి చరిత్రలో ఎలాంటి గుర్తింపు లేని త్యాగాలు ఎన్ని వ్యక్తులను స్మరించే విధంగా చేస్తున్నారని ఇంతకంటే ఘోరం మరొకటి ఉండదని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించే విధంగా పాఠ్యాంశాలలో చేర్చి శృతి చిహ్నాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ క్రమంలో తెలంగాణ విముక్తి చేసిన తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో శ్రీరాంసాగర్ రెండవ దశ కాలువ నిర్మించాలని తద్వారా ఉమ్మడి నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లా వాసులకు సాగు,త్రాగు నీటిని అందించాలని ఎంతో పోరాడి అప్పటి పాలకులపై ఒత్తిడి తెచ్చి సాధించిన అమరజీవి కామ్రేడ్ బి.ఎన్.రెడ్డి పేరును ఎస్సారెస్పీ రెండవ దశ కాల్వకు నామకరణం చేయకపోవడం సిగ్గుచేటు అని ఇప్పటికైనా తక్షణమే నామకరణం చేయాలని అలాగే ట్యాంకుబండ్ పై బి.యన్.రెడ్డి కాంస్య విగ్రహాన్ని,శృతి వనాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.అందులో భాగంగా ఈ నెల 19న ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏం సిపిఐ(యు)పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ తరపున పిలుపునిస్తున్నారూ...




# జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి లో 87 దరఖాస్తులు..!





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ లు విక్టర్, మదన్ మోహన్, డిప్యూటి ట్రైనీ కలెక్టర్ రవితేజ వివిధ మండలాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు, సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే స్పందించి పరిష్కరించాలని ఆన్నారు. ఈ సందర్భంగా ప్రజావాణి లో ఎక్కువగా ఇందిరమ్మ ఇళ్ల పథకం కు సంబంధించి వివిధ రకాల సమస్యల పై అర్జీలను స్వీకరించి అర్జీదారుని యొక్క సమస్యలను వెంటనే పరిష్కరించి ఇళ్ల నిర్మాణాలకు తగు చర్యలు తీసుకోవాలని ఆన్నారు. ఆయా శాఖలకు సంబంధించిన దరఖాస్తులు విద్యా, వైద్యం, మిషిన్ భగీరథ, విద్యుత్, డి డబ్ల్యు ఓ, ఆర్టీసీ, భూభారతి, రెవెన్యు కు సంబంధించిన వివిధ రకాల దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించి సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులకు అందించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా తహసిల్దార్లతో మాట్లాడుతూ. భూభారతీ, రెవెన్యు సదస్సులకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని, అలాగే ఆయా మండలాల తహసీల్దార్లు వరి కొనుగోలు కేంద్రాలను ప్రతీ రోజు పర్యవేక్షించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రజావాణి కి 87 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ ప్రజావాణిలో ఆయా శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా మత్స్య శాఖ ఇంచార్జి అధికారిగా

కె. డోలిసింగ్ బాధ్యతలు స్వీకరణ...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి నూతన జిల్లా మత్స్య శాఖ ఇంచార్జి అధికారిగా కె. డోలిసింగ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అశిష్ సాంగ్వాన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. ఇంతకు ముందు ఇక్కడ మత్స్య శాఖ అధికారిగా పని చేసిన పి. శ్రీపతి, వరంగల్ , హన్మకొండలకు వర్క్ డిప్యూటేషన్ పై బదిలీ అయ్యారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కె. డోలిసింగ్ నిజాంసాగర్ లోని మత్స్య విత్తన క్షేత్రంలో విధులు నిర్వహించారు. ప్రస్తుతం అదే మత్స్య విత్తన క్షేత్రానికి ఇంచార్జి గా కొనసాగుతారు. ఈ నియామకానికి సంబంధించి మత్స్యశాఖ డైరెక్టర్ డా. కే. నిఖిల, ఐఏఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.

# అయ్యప్ప స్వాములకు నిత్యం అన్నప్రసాద వితరణ దాత : బొబ్బల వెంకట్-రామ్ రెడ్డి (టామ్ రెడ్డి)





**చండూరు మండలం నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా చండూరు మండలం శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం-చండూరు ఓం శ్రీ అన్నపూర్ణాయే నమః అన్నపూర్ణ సాధ పూర్ణ శంకర ప్రాణ వల్లభ జ్ఞాన వైరాగ్య సిధ్యర్థం భిక్షం దేహిచ పార్వతి అయ్యప్ప స్వాములకు అయ్యప్ప స్వాముల మండల దీక్ష కాలంలో నిత్యం అన్నప్రసాద వితరణ దాత : టి ఆర్ ఇన్ఫ్రా డెవలపర్స్ %ం% టి ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బొబ్బల వెంకట్-రామ్ రెడ్డి (టామ్ రెడ్డి) వారికి వారి కుటుంబానికి ఎలావేళలో ఆ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని స్వాములు తెలిపారు...

# ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్.....








**యాదగిరిగుట్ట నవంబర్ 17.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డుకు చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు కవిత రమేష్ లు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ గృహప్రవేశంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. సొంత ఇంటి కల నెరవేరి గృహప్రవేశం చేయడం శుభ పరిణామం అని అన్నారు. ఈ సందర్భంగా ఈ గతంలో ఇచ్చిన మాట ప్రకారం బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత చేతుల మీదుగా పట్టుబట్టలు పెట్టారు. అదేవిధంగా యటా పొట్టేలు ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగ సత్యనారాయణ, తాజా మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కవిత రమేష్ ల బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డ్ కాలనీకి మిషన్ భగీరథ వాటర్ కనెక్షన్ ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధీ నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ, బృందావన్ కాలనీ, కౌండిన్య కాలనీ, జి ఆర్ కాలనీ లకు మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సౌకర్యం కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా లిసిపిఎం పార్టీ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రేణుక మాట్లాడుతూ. హౌసింగ్ బోర్డ్ కాలనీ,బృందావన్ కాలనీ, కౌండిన్య కాలనీ, జి ఆర్ కాలనీలకు మిషన్ భగీరథ మంచినీటి సౌకర్యం లేకపోవడం వల్ల బోరు నుండి వచ్చే ఫ్లోరైడ్ వాటర్ తాగడం వల్ల అక్కడి ప్రజలు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. అదేవిధంగా బోరు నుండి వచ్చే నీరు అపరిశుభ్రంగా ఫ్లోరైడ్ శాతం ఎక్కువ ఉండడం వల్ల పక్షవాతం జుట్టు రాలిపోవడం ఇన్ఫెక్షన్లు వచ్చి ప్రజలు రోగాల పాలవుతున్నారని అన్నారు. వెంటనే మిషన్ భగీరథ ద్వారా కనెక్షన్ అందించి మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు ముదాం అరుణ్ , కే సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ స్పీకర్ కొయ్యే మోషేన్‌రాజుని కలిసిన తాటిపర్తి. చంద్రశేఖర్



**యర్రగొండపాలెం నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలం సోమవారం రోజు ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ స్పీకర్ కొయ్యే మోషేన్‌రాజు ని మర్యాదపూర్వకంగా కలిసిన యర్రగొండపాలెం శాసనసభ్యులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్

# కేజీహెచ్ లో ఫుడ్ పాయిజన్ బాలికలను పరామర్శిచ

రాష్ట్ర టిడిపి కార్యదర్శి మాజీ జీసీసీ చైర్మన్” ఎం వి వి ప్రసాద్”



**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** రాజేంద్రపాలెం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరగడంతో కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న విద్యార్థులను రాష్ట్ర టిడిపి కార్యదర్శి మాజీ డిసిసి చైర్మన్ ఎం వి వి ప్రసాద్ ఆదివారం రాత్రి పరామర్శించారు. విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న జరత హాసిని (ఆరవ తరగతి) టి కీర్తి ప్రసన్న (10వ తరగతి) బాలికలకు అందుతున్న వైద్య సేవలపై సంబంధిత వైద్యాధికారులను వార్డెన్ జ్యోతి హెచ్ఎం గోపాల్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంవివి ప్రసాద్ మాట్లాడుతూ విశాఖ కింగ్ జార్జ్ హాస్పిటల్ లో ఫుడ్ పాయిజన్ జరిగి చికిత్స పొందుతున్న బాలికలు ఆరోగ్యవంతంగానే ఉన్నారని తెలిపారు. కానీ ఇలాంటి సంఘటనలు గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో పునరావృతం కాకుండా అధికారులు తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ఏ టి డబ్ల్యూ మండలంలో ఉన్న ఆశ్రమ పాఠశాలలో నిత్యం పర్యవేక్షణ చేస్తూ ఫుడ్ పాయిజన్ వంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని సూచించారు

# 20న ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా



**యర్రగొండపాలెం నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** యర్రగొం దపాలెం పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సహకారంతో ఈనెల 20వ తేదీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఈ జాబ్ మేళాలో దాదాపుగా 9 కంపెనీలు జాబ్ పాల్గొంటాయన్నారు.19 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూకు హాజరయ్యేటప్పుడు పాన్ కార్డు, ఆధార్ కార్డుతో పాటు జిరాక్స్ సరిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు. ఇంటర్వ్యూ లో ఎంపికైన అభ్యర్థులకు నెలకు జీతం రూ.13 వేల నుంచి రూ.20 వేల వరకు ఇవ్వటం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ బి. విజయకుమారి సెల్ 9553945387, 8187084281 నెంబర్ లను సంప్రదించాలని కోరారు.

# మహాలక్ష్మి ఆలయంలో అమ్మవారికి జలాభిషేకము, ప్రత్యేక పూజలు






**బూర్గంపాడు,నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం ,పాత సారపాక లో కొలువై ఉన్న మహా లక్ష్మి అమ్మవారికి, శివయ్యకు కార్తీక సోమవారం సందర్భంగా శివకామేశ్వరి కిరాణం అండ్ జనరల్ స్టోర్స్ వారా రామారావు సుజాత దంపతుల ఆధ్వర్యంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది అదేవిధంగా సాయంత్రం కార్తీక దీపోత్సవ కార్యక్రమం నకు అంగరంగ వైభవంగా ఏర్పాట్లు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ 100 సంవత్సరాల క్రితం నుండి అమ్మవారి ఇక్కడ ఉన్నారని, ఇక్కడ గ్రామస్తులు ఏ పని ప్రారంభించిన ,ఏ శుభకార్యం ప్రారంభించిన ముందుగా అమ్మవారి ఆలయానికి వచ్చి పూజలు చేసి అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్న అనంతరం పనులు ప్రారంభిస్తామని,నమ్మి కోల్చిన వారికి కొంగుబంగారమై కోర్కెలు తీర్చే తల్లి మహా లక్ష్మి తల్లి అని,మహిమగల తల్లి,ఈ ఊరిని కంటికి రెప్పలా కాపాడుతున్న అమ్మ వారు అని,అమ్మ దయ వల్ల అందరూ సంతోషంగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హాస్టల్ వార్డెన్స్ పై నిర్లక్ష్యంపై ఫిర్యాదు చేసిన మాజీ జడ్పీటిసి పాల్వంచ దుర్గ

- ఆహార నాణ్యత, భోజన సదుపాయం కూడా పేలువంగా

- ప్రభుత్వ హాస్టలను అధికారులు తనిఖీ చేయ్యాలి



Date: 17-11-2025

To
1. The Project Officer, ITDA Bhadrachalam
2. The Sub-Collector Bhadrachalam

Subject: Complaint on negligence of hostel wardens and lack of supervision

Yours sincerely,
Palvancha Durga
Ex-ZPTC, Manuguru



**భద్రాచలం, నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ హాస్టల్లో పనితీరు సక్రమంగా లేదని మాజీ జెడ్పిటిసి పాల్వంచ దర్గా ఐటీడీఏ భద్రాచలం ప్రాజెక్ట్ ఆఫీసర్ కు, సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి ప్రభుత్వ హాస్టల్స్ ను తనిఖీ చేస్తే పలు విషయాలు బయటపడ్డాయని ఆమె తెలిపారు. హాస్టల్ వార్డెన్లు రోజువారీగా విధులు నిర్వహించడం లేదని,విధులకు గైర్హాజరు అవుతున్నారని తెలిపారు.హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.వార్డెన్ లో నిర్లక్ష్యంతో ప్రభుత్వ హాస్టల్లో కుంటుపడుతున్నాయని పాల్వంచ దుర్గ వాపోయారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ అధికారులు హాస్టల్లో తనిఖీ చేస్తూ మెరుగైన విద్య, విద్యార్థులకు అందేలా చూడాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వార్డెన్ విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆహార నాణ్యత భోజన సదుపాయాలు కూడా పేలవంగా మారాయి అపేలవంగా మారాయన్నారు. హాస్టల్ వార్డెన్ లు అనుసరిస్తున్న తీరుపై భద్రాచలం ఐటిడిఏ అధికారి, సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.

# ది ప్రెస్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట పూర్తిస్థాయి కమిటీ ఏకగ్రీవం



**సూర్యాపేట, నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ది ప్రెస్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట పూర్తి స్థాయి కమిటీని సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తిరుమల గ్రాండ్ హోటల్ లో సభ్యులందరి ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: నాయిని శ్రీనివాసరావు,

ప్రధాన కార్యదర్శి:కందుకూరి యాదగిరి,

కోశాధికారి:చర్లపల్లి గిరీష్ కుమార్,

సీనియర్ ఉపాధ్యక్షులు: సుంకరబోయిన వెంకటయ్య లను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్న విషయం తెలిసిందే. వీరితో పాటు ఈ రోజు సోమవారం పూర్తి స్థాయి కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

గౌరవ అధ్యక్షులు: పాల్వాయి జానయ్య, పల్లె మణి బాబు, పొట్టెపాక సైదులు.

గౌరవ సలహాదారులు: మానుకొండ రాము, ధూపాటి శ్యాంబాబు, టేకుల సుధాకర్, గుంటి శ్రీనివాస్, మామిడి రవి, దుస్సా చంద్రశేఖర్.

ఉపాధ్యక్షులు: లింగాల సాయి గౌడ్, దుర్గం బాలు, నందిపాటి సైదులు, కొరివి సతీష్ యాదవ్, గుడపూరి ప్రభాకర్ (ప్రభు), దేశ గాని వెంకట్ గౌడ్.

సహాయ కార్యదర్శిలు: నజీర్ ఖాన్, యోయో టీవీ శంకర్, దుర్గం సుమన్, బచ్చలకూరి వెంకన్న, కాటం గౌడ్, వల్దాసు శంకర్.

ప్రచార కార్యదర్శులు: మహమ్మద్ గౌస్, మామిడి సైదయ్య, తాప్సి అనిల్, కొమ్మ గాని సైదులు గౌడ్, చందుపట్ల శ్రీకాంత్, కుంచం రాంబాబు.

కార్యవర్గ సభ్యులు: యాతాకుల మధుసూదన్,మామిడి వెంకట్, తిరుపతి శ్రీనివాస్, కొండ రవి, అబ్దుల్ అజీజ్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అఖండ భూమి

మంగళవారం 18-11-2025

# వృద్ధుల హక్కులు సేవలపై అవగాహన వృద్ధాశ్రమాల్లో సేవా కార్యక్రమాలు

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎన్.శ్రీలక్ష్మి






**రాజమహేంద్రవరం నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ శ్రీమతి ఎన్.శ్రీలక్ష్మి సోమవారం జీవకారుణ్య సంఘం, స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలను సందర్శించారు. వృద్ధులకు అందిస్తున్న ఉచిత న్యాయ సేవలపై అవగాహన కల్పించారు. సంస్థలోని వృద్ధుల యోగ క్షేమాలు, భోజన%-%అల్పాహార సదుపాయాలు, ఆరోగ్య పరిస్థితులు గురించి వివరాలు తెలుసుకున్నారు. పిల్లలకు ఆస్తి ఇచ్చి తరువాత నిర్లక్ష్యం ఎదురైతే, 90 రోజులలోపే ఆస్తిని తిరిగి పొందే న్యాయహక్కు ఉందని వృద్ధులకు తెలియజేశారు. వృద్ధుల సంక్షేమం కోసం న్యాయ సంస్థ వివిధ ప్రభుత్వ విభాగాలతో సమన్వయంగా పనిచేస్తుందని తెలిపారు. వృద్ధులకు ఏ విధమైన సహాయం అవసరమైనా 15100 నంబర్‌కు కాల్ చేయాలని, లీగల్ వాలంటీర్లు వెంటనే స్పందిస్తారని శ్రీలక్ష్మి వివరించారు. కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేయగా, మధ్యాహ్నం సమయంలో వారికి స్వయంగా భోజనం పళ్ళ ను అందించారు. ఈ కార్యక్రమంలో జీవ కారుణ్య సంఘం ఈవో తారకేశ్వరరావు, డా.ఎన్.అశోక్ కుమార్, సూపరింటెండెంట్ రాజు, స్వర్ణాంధ్ర నిర్వాహకుడు గుబ్బల రాంబాబు, మెడికల్ ఆఫీసర్ పి.భవాని, ప్రేమ్ కుమార్, కె.నారాయణరెడ్డి, డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు, కోర్టు సిబ్బంది, లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు

## లంపకలోవ గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు 41 రోజు దీక్ష పూర్తిచేసుకుని శబరిమలకు అయ్యప్ప స్వాములు





**ప్రత్తిపాడు నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** మండలంలో అయ్యప్ప స్వామి దీక్ష తీసుకున్న మాలదారులు శరణ ఘోషతో శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి తరలి వెళ్లారు. గ్రామాల్లో 41ఒక్క రోజు దీక్ష పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు హరిహరపుత్ర అయ్యప్ప స్వామి పీఠం వద్ద బొల్లు గంగాధర్ గురు స్వామి అయ్యప్ప స్వాములకు ఇరుముడి కట్టి శరణ ఘోషతో తల్లిదండ్రులు బంధువులు సమక్షంలో అయ్యప్ప స్వాములు శరణ ఘోషతో శబరిమలై కి భారీ ఎత్తున తరలి వెళ్లారు. లంపకలోవ గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకుని దేవాలయాల్లో పూజలు నిర్వహించి అయ్యప్ప స్వామి కటాక్షాలతో 41ఒక్క రోజు లు దీక్ష తీసుకుని దీక్ష పూర్తయిన అనంతరం శబరిమలై అయ్యప్ప స్వాములు తరలి వెళ్లారు. శబరిమలై లో అయ్యప్ప స్వామి దేవాలయం తెరవడంతో భారీ ఎత్తున మండలం నుండి స్వాములు అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లారు.

## శ్రీశైల దేవస్థానంలో కార్తిక మహెూత్సవాలు












**శ్రీశైలం నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** కార్తీకమాసంలో నాల్గవ సోమవారమైన భక్తులు వేకువజాము నుండే అధిక సంఖ్యలో ఆలయాన్నిసందర్శిస్తున్నారు. అలాగే వేకువజాము నుంచే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలాచరించుకుని శ్రీస్వామిఅమ్మ వార్ల దర్శనార్థమై ఆలయానికి చేరుకుంటున్నారు. దర్శనం ఏర్పాట్లు కార్తీకమాసంలో ప్రభుత్వసెలవుదినాలు, కార్తీక సోమవారాలు మరియు కార్తీకపౌర్ణమి రోజులలో భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రానికి చేరుకోవడం జరుగుతోంది. భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది. వేకువజామున 3గంటలకు ఆలయ ద్వారాలు తెరచి ప్రాత:కాలసేవలను జరిపించిన అనంతరం వేకువజామున గం.4.30ల నుంచి సాయంత్రం గం.4.00ల వరకు దర్శనాలను కొనసాగించడం జరుగుతోంది. అదేవిధంగా తిరిగి సాయంత్రం గం. 5.30ల నుంచి దర్శనాలు కొనసాగుతాయి. అదేవిధంగా కార్తీకమాస రద్దీరోజులలో అనగా శని,ఆది,సోమవారాలు శుద్ధఏకాదశి, కార్తీక పూర్ణిమ మొదలైన రోజులు కార్తీకమాసములో మొత్తం 16 రోజులుస్వామివారి స్పర్శదర్శనం పూర్తిగా నిలుపుదల చేయబడింది. అదేవిధంగా ఈ రద్దీరోజులలో సామూహిక ఆర్జిత అభిషేకాలను కూడా నిలుపుదల చేయడంజరిగినది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా సదుపాయాలను కల్పించేందుకై దేవస్థానం శాఖాధిపతులకు, పర్యవేక్షకులకు, ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి. దాదాపుగా కార్యాలయం సిబ్బంది అంతా కూడా ప్రత్యేక విధులను నిర్వర్తిస్తున్నారు.

కార్తీకదీపోత్సవంభఏర్పాట్లు చేయడం జరిగిందిక్తులు కార్తికదీపారాధన చేసుకునేందుకు వీలుగా ఆలయ ఉత్తర మాడవీధి మరియు గంగాధరమండపం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది

## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ కో ఆర్డినేటర్ నీరుకొండ సత్యనారాయణ



Neerukonda Satyanarayana
Co-ordinator
Prathipadu Constuency
Kakinada District.
Cell : 9491392030

INDIAN NATIONAL CONGRESS PARTY

Date : 17/11/202

టు,
ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వారు,
ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ,
ఆంధ్రరత్న భవన్,
విజయవాడ.

అయ్యా!

నా 30 సంవత్సరముల రాజకీయ జీవితంలో సర్పంచ్, జెడ్.పి.టి.సి., ప్రత్తిపాడు నియోజకవర్గ కో-ఆర్డినేటర్‌గా కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రజలకు సేవలు అందించియున్నాను. ప్రస్తుత వ్యక్తిగత కారణములు రీత్యా కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, కో-ఆర్డినేటర్ పదవికి రాజీనామ చేయుచున్నాను. ఇంతకాలం కాంగ్రెస్ పార్టీ నా మీద ఉంచిన భాధ్యతను సక్రమంగా నిర్వర్తించినానని తెలియపరుస్తూ సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలందరికి నా హృదయపూర్వక ధన్యవాదములు.

ఇట్లు
తమవిశ్వసనీయ
నీరుకొండ సత్యనారాయణ
కో-ఆర్డినేటర్,
ప్రత్తిపాడు నియోజకవర్గం.

కాపీ టు
1. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వారికి, కాకినాడ జిల్లా.

# 1-71/1, Meraka Street, Yarravaram, Yeleswaram Mandal, Kakinada District - 533431. A.P.
nvvsatyanarayana2030@gmail.com



**ప్రత్తిపాడు నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ నీరుకొండ సత్యనారాయణ సోమవారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. తన వ్యక్తిగత కారణాలు వల్ల పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, కాంగ్రెస్ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ కో ఆర్డినేటర్ పదవికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. 30 సంవత్సరాలుగా క్రియాశీలక రాజకీయాల్లో ఉన్నానని నీరుకొండ సత్యనారాయణ అన్నారు. గ్రామ సర్పంచ్ గా, జిల్లా సర్పంచ్ ల సమాఖ్య ఉపాధ్యక్షుడుగా, జడ్పీటీసీగా, క్రియాశీలక రాజకీయాలలో వ్యవహరించానన్నారు. ఇప్పటి వరకూ నాకు అన్ని విధాలుగా సహకరించిన, యర్రవరం గ్రామ ప్రజలకు,ఏలేశ్వరం మండల ప్రజానికానికి, ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలకు,ధన్యవాదాలు తేలుతున్నానన్నారు. నా కార్యకర్తలు, అభిమానులు,అభీష్టం మేరకు భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని ఈ సందర్భంగా నీరుకొండ మీడియా ముఖంగా తెలిపారు.

# రూ.100 కోట్లతో నగరంలో జార్విన్ ఏవియేషన్ అకాడమీ

- పైలట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్
- 400 నుంచి 500 మందికి ఉద్యోగ అవకాశాలు
- వైజాగ్ సదస్సులో భాగంగా ఈ పెట్టబడులు
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వెల్లడి
- ఏవియేషన్ పైలట్లను తీర్చిదిద్దుతాం
- వచ్చే ఏప్రిల్... మే నాటికి 40 మందితో మొదటి బ్యాచ్ ప్రారంభం
- త్వరలో ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు
- అకాడమీ అధినేత శ్రీ ఫణీంద్ర ఆరుమిల్లి వెల్లడి






**రాజమహేంద్రవరం నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** వైజాగ్ లో జరిగిన సిఐఐ పెట్టబడుల సదస్సులో భాగంగా రాజమండ్రికి రూ.100 కోట్ల పెట్టుబడులు వచ్చాయని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. రాజమండ్రి నగర చరిత్రలో ఇదొక మైలురాయి అని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. జార్విన్ ఏవియేషన్ అకాడమీని శ్రీ ఫణీంద్ర ఆరుమిల్లి ఏర్పాటు చేయడానికి ఎంఓయు చేసుకున్నారని ఆయన తెలిపారు. హెూటల్ లా హాస్పిన్ లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని ప్రతి ఎమ్మెల్యే బాధ్యత తీసుకుని ఈ పెట్టుబడులు రావడానికి ప్రయత్నాలు చేశామని దీనికి రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్,కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మహన్ నాయుడు ఎంతగానో సహకరించారని ధన్యవాదాలు తెలిపారు. మార్పు దిశగా ఇది కీలక మలుపని ఆయన అన్నారు. ఏవియేషన్ రంగంలో స్కిల్ డెవలప్మెంటు కీలకమని ఆయన చెప్పారు. ఎకో సిస్టానికి ఇది నాంది పలుకుతుందని ఆయన అన్నారు. రాజమండ్రి నగర యువత కోసం రూ. 100 కోట్ల పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చిన శ్రీ ఫణీంద్ర ఆరుమిల్లికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్ల రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వచ్చాయని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ పై నమ్మకంతో విదేశీ ,స్వదేశీ ప్రతినిధులు, పెట్టుబడిదారులు వైజాగ్ సదస్సుకు తరలివచ్చారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వ్యాఖ్యానించారు. అకాడమీ అధినేత శ్రీ ఫణీంద్ర ఆరుమిల్లి మాట్లాడుతూ తమది రాజమండ్రి సమీపంలోని రాజోలు అని అందుకే రాజమండ్రితో తనకు అనుబంధం ఉందని, అందుకే ప్రాంతంలో ఏవియేషన్ అకాడమీ ఏర్పాటు చేయాలని భావించామని చెప్పారు. దీనికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సహకరించారని, ప్రభుత్వం, మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రి కె.రామ్మోహన్ నాయుడు సహకరించినట్లు చెప్పారు. పైలట్ కావాలన్న తన కోరిక తీరలేదని అందుకే ఈ అకాడమీ ద్వారా ఏవియేషన్ పైలట్లను తయారు చేస్తామని చెప్పారు. గత 17 సంవత్సరాలుగా హైదరాబాద్ కేంద్రంగా జార్విన్ సొల్యూషన్స్ నిర్వహిస్తున్నామని, 800 మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నామని చెప్పారు. అమెరికా, ఆస్ట్రేలియా, యు.కె.లో సంస్థ వ్యాపారం ద్వారా విదేశాల్లోను రూ.50 కోట్ల టర్నోవరు ఉందని ఆయన చెప్పారు. రాజమండ్రి సమీపంలోని విమానాశ్రయంలో తమకు స్థలం కేటాయిస్తున్నారని, జనవరిలో కార్యకలాపాలు మొదలుపెట్టి ఏప్రిల్ - మే నాటికి 40 మందితో మొదటి బ్యాచ్ ప్రారంభిస్తామని ఆయన చెప్పారు.14 నెలల శిక్షణతో పైలట్లను తీర్చిదిద్దుతామని అన్నారు. దేశంలో సంవత్సరానికి 25 వేలమంది పైలట్ల అవసరం ఉందని ఆయన చెప్పారు. భవిష్యత్తులో ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి కోర్సులు కూడా తెస్తామని చెప్పారు. లాజిస్టిక్ ప్రాజెక్టు కూడా ప్రారంభించే యోచన ఉందని శ్రీ ఫణీంద్ర ఆరుమిల్లి చెప్పారు. విలేకరుల సమావేశంలో రాజమండ్రి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు తవ్వా రాజా పాల్గొన్నారు.

# న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలి




- -41-ఏ చట్టాన్ని ఉపసంహరించాలి
- న్యాయవాదులకు 50 లక్షల ఉచిత ఆరోగ్యబీమా కల్పించాలి
- సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా న్యాయవాదుల పోరాట కమిటీ ధర్నా
- సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేత



**రాజమహేంద్రవరం, నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల న్యాయవాదులపై రాష్ట్రవ్యాప్తంగా దాడులు పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ తూర్పుగోదావరి జిల్లా న్యాయవాదుల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కోర్టు, సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద న్యాయవాదులు ఆందోళన చేపట్టారు. తొలుత కోర్టు ప్రాంగణం వద్ద ఆందోళన చేపట్టిన న్యాయవాదులు ర్యాలీగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకొని ధర్నా చేశారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ ప్రతినిధి పి.వి.వివిఎస్.బి. రాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 వేలకు పైబడి న్యాయవాదులు వృత్తిని కొనసాగిస్తున్నారని, ఇటీవల పోలీసులు, నేరస్తులు న్యాయవాదులపై దురుసుగా ప్రవర్తించి దాడులు చేస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం కల్పిస్తూ చట్టం చేయాలని కోరారు. ఇదివరకు ఇచ్చిన 41ఏ చట్టాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. మూడు సంవత్సరాల లోపు శిక్షలకు సంబంధించి సంబంధిత పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు ఇచ్చిన అధికారాలను ఉపసంహరించాలని, న్యాయస్థానంలోనే బెయిల్ పొందే అవకాశం కల్పించాలని కోరారు. న్యాయవాదులకు వారి కుటుంబ సభ్యులకు 50 లక్షల రూపాయల ఉచిత ఆరోగ్యబీమాను కల్పించాలని డిమాండ్ చేశారు. జూనియర్ న్యాయవాదులకు ఇచ్చే స్టై ఫండ్ ను ఐదువేల నుండి 10000 కు పెంచాలని కోరారు.జూనియర్ న్యాయవాదులకు న్యాయపరిజ్ఞానం కోసం లైబ్రరీ నిమిత్తం నిధులు మంజూరు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయవాదులకు ప్రభుత్వం గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దూడల త్రినాధరావు, ధర్నాలకోట వెంకటేశ్వరరావు,సాదిక్ హుస్సేన్ ,ఎస్ ప్రవీణ్ కుమార్, బదుగు రాజు, కొండేటి వరలక్ష్మి, రూపా రాజేశ్వరి, బీరా అరుణ్ కుమార్, నంద జంగా రాజశేఖర్,బి వీరరాజు, దంగేటి మౌనిక,డి రాజా రత్నం, ఓట్ల శ్రీనివాస్, సందశి చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రామాపురం బీచ్‌లో ఆత్మీయ సమ్మేళనం

ఘనంగా జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలు..

**చిలకలూరిపేట నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** జాతీయ పత్రిక దినోత్సవం,మరియ కార్తీక వన సమారాధననీ పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అనుబంధ సంస్థ అయిన ప్రెస్ క్లబ్, చిలకలూరిపేట యూనియన్ కుటుంబ సభ్యులు,ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో కలసి చీరాల రామాపురం బీచ్‌లో ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియా సోదరుల ఆత్మీయ సమ్మేళనం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించారు. నిత్యం వార్తల వేటలో, ప్రజల సమస్యల పరిష్కారంలో నిమగ్నమై ఉండే జర్నలిస్టులు, ఈ ఆత్మీయ సమ్మేళనం సద్వినియోగం చేసుకుంటూ కుటుంబ సభ్యుల మాదిరిగా ఉల్లాసంగా గడపడానికి ఈ సమ్మేళనం వేదికగా నిలిచింది.ఈ సందర్భంగా, కార్యక్రమానికి హాజరైన పాత్రికేయులంతా మొదటగా ఉల్లాసంగా సముద్ర స్నానం చేశారు. సముద్రపు ఒడ్డున ఆహ్లాదకరమైన వాతావరణంలో సేద



తీరుతూ, కొద్దిసేపు తమ వృత్తిపరమైన, వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ కాలక్షేపం కబుర్లు చెప్పుకున్నారు. అనంతరం, అందరూ కలిసి ఒకే చోట కూర్చుని రుచికరమైన భోజనాలు చేశారు. పత్రికా రంగంలో ఎదురవుతున్న సవాళ్లు, క్షేత్ర స్థాయిలో అనుభవాలు, అలాగే జర్నలిస్టుల సంక్షేమం వంటి అంశాలపై ఈ సందర్భంగా చర్చించుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఆత్మీయ సమ్మేళనం పత్రికా సోదరుల మధ్య మరింత బంధాన్ని, సహకారాన్ని పెంచేందుకు దోహదపడిందనీ చెప్పవచ్చు ఈ కార్యక్రమంలో ప్రెస్



క్లబ్ సెక్రటరీ షేక్ ధరియావలి, ఏపీయూడబ్ల్యూజే మాజీ కౌన్సిల్ మెంబర్ షేక్ మస్తాన్ వలి,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ వార్త ప్రసాద్,ఆలపాటి ఆంజనేయాలు, తోట మల్లిఖార్జున రావు,సత్యం , సయ్యద్ సిద్దిక్, గూడూరి సుబ్బు,దీవి దాసు మేడూరి ఆంజనేయాలు,వై శ్రీధర్.సి సి. సుభాని. కోచర్ల చందు, రావిపాటి రాజా. కే.రమేష్.ఎన్ .శ్రీకాంత్ .కొనికి సాంబశివరావు.మనోహర్. సుందర్ బాబు, ప్రసాదు, యాసం రవి, తదితరులు పాల్గొన్నారు

# విద్యారంగంలో లోకేశ్ విప్లవాత్మక మార్పులు చేపట్టారు: ప్రత్తిపాటి




నాణ్యమైన విద్యాబోధనంటే పాఠశాల భవనాలకు రంగులద్దడమేనని భావించిన అజ్ఞానులు గత పాలకులు

చిలకలూరిపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.2.10 కోట్లు నిధులు అందించిన మంత్రి లోకేశ్ కు, కేంద్రప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు

**చిలకలూరిపేట నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** వినూత్న సంస్కరణల అమలు, పారదర్శక విధానాలు, విద్యాప్రమాణాల పెంపుతో రాష్ట్ర విద్యారంగంలో విద్యాశాఖ మంత్రి నారాలోకేశ్ విప్లవాత్మక మార్పులు చేపట్టారని, మెగా డీఎస్సీ నిర్వహణ, పాఠ్యాంశాల మార్పు, సాంకేతికతతో కూడిన బోధన వంటి నిర్ణయాలు ఆయన పనితీరుని ప్రజలు మెచ్చేలా చేశాయని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. స్మార్ట్ క్లాస్‌రూములు, ల్యాబ్స్, లైబ్రరీలు, క్రీడా సదుపాయాలతో పాటు విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పన విషయంలో లోకేశ్ రాజీలేకుండా వ్యవహరిస్తున్నారన్నారు.

**గత పాలకుల అజ్ఞానం విద్యార్థుల జీవితాల్లో చీకట్లు నింపింది**

నాడు-నేడు పేరుతో గత పాలకులు రాష్ట్ర విద్యారంగాన్ని పూర్తిగా పతనావస్థకు చేర్చారని, విద్యా ప్రమాణాలు దిగజార్చి, భావితరాల భవిష్యత్ ను చిన్నాభిన్నం చేశారని ప్రత్తిపాటి తెలిపారు. పాఠశాల భవనాలకు రంగులద్దడమే నాణ్యమైన విద్యాబోధనగా భావించిన గతపాలకుల అజ్ఞానం రాష్ట్ర విద్యార్థుల జీవితాల్లో చిమ్మచీకట్లు నింపిందన్నారు.

**మౌలిక వసతుల కల్పనకు రూ. 2.10 కోట్ల నిధుల కేటాయింపు**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అవసరమైన నిధుల కేటాయింపులో లోకేశ్ వేగంగా స్పందిస్తున్నారని, దానిలోభాగంగానే చిలకలూరిపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలతో పాటు, పట్టణంలోని గాంధీపేటలోని పాఠశాల అభివృద్ధికి, కేంద్ర ప్రభుత్వ సహకారంతో బిగ్స్ ( బేసిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ ఇన్ గవర్నమెంట్ స్కూల్స్) విధానం ద్వారా 2025-26 విద్యా సంవత్సరానికి గాను, రూ.2.10 కోట్ల నిధులు మంజూరు చేయించారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పాఠశాలలల్లో కల్పించాల్సిన వసతుల గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లినప్పుడే వీలైనంత త్వరగా నిధులు అందేలా చూస్తానని, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా పనులన్నీ సకాలంలో పూర్తిచేయాలని చెప్పారని ప్రత్తిపాటి తెలిపారు. నియోజకవర్గ విద్యార్థుల భవిష్యత్ కు ఇబ్బంది లేకుండా, విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా సకాలంలో పాఠశాలల అభివృద్ధికి నిధులు కేటాయించిన మంత్రి లోకేశ్ కు, కేంద్ర ప్రభుత్వానికి ప్రత్తిపాటి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అఖండ భూమి

మంగళవారం 18-11-2025

## రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ని సన్మానించిన చెంచు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ.అకంకారావు



**పుల్లల చెరువు నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** సోమవారం నిర్వహించిన విజయవాడ నగరం లో తుమ్మలపల్లి కళా క్షేత్రం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ గా నూతనంగా పదవి భాద్యతలు చేపట్టిన సొళ్ల. బొజ్జి రెడ్డి , సభ్యులు ను విజయవాడ లో ప్రమాణ స్వీకారం మహోత్సవంలో పాల్గొన్న చెంచు కమ్యూనిటీ డెవలప్మెంట్ బొజ్జ. అంకారావు మర్యాద పూర్వకంగా వారిని కలిసి శాలువా కప్పి పులబుకే ఇచ్చి స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చెంచు కమ్యూనిటీ డెవలప్మెంట్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ చెంచు లకు ఉన్న సమస్యలను వారికి వివరించారు నిరు పేదలైన చెంచులకు వరి గూడేల చెంచు కాలనీలకు సరైన రహదారులు లేవని వరి ఇళ్లలో సరైన నిర్మాణం లేదని ఆయనకు వివరించారు. అందువలన ప్రభుత్వం ద్వారా మా చెంచు గిరిజన ప్రజలను ఆదుకోవాలని చైర్మన్ సొళ్ల.బోజ్జి రెడ్డి ని కోరారు.

## జిల్లా స్థాయి ఖోఖో జట్టులో స్థానం సాధించిన నలంద హైస్కూల్ విద్యార్థి



**యర్రగొండపాలెం నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ఒంగోలులో జరగబోవు జిల్లా స్థాయి ఖోఖో జట్టులో ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఖోఖో జట్టు నందు స్థానం సాధించిన నలంద హైస్కూల్ విద్యార్థి. సోమవారం మార్కాపురం బాయ్స్ హైస్కూల్ నందు జిల్లా స్థాయి క్రీడాపోటీలకు గాను నియోజకవర్గ జట్టు సెలక్షన్ నందు నలంద ఉన్నత పాఠశాలకు సంబంధించిన తొమ్మిదవ తరగతి విద్యార్థి వై. బాలగోపి ప్రతిభ కనపరిచి నియోజక వర్గ జట్టునందు స్థానం సాధించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మేకల రామకృష్ణరెడ్డి, కరస్పాండెంట్ పద్మజ ఓబులరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు అవులయ్య విద్యార్థిని అభినందిస్తూ రేపు జరగబోవు పోటీలలో మంచి ప్రతిభ చూపించాలని అభినందించడం జరిగింది.

## చైతన్య హై స్కూల్, కృష్ణ వేణి, నలందా స్కూల్స్ నందు పరీక్షల నిర్వహణ పర్యవేక్షణ

స్థానిక మండల విద్యాశాఖ అధికారి పి.ఆంజనేయులు



**యర్రగొండపాలెం నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలోని పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు సమ్మేటివ్ అసెస్మెంట్ ప్రభుత్వ పరీక్షలు నిర్వహిస్తున్న సందర్భంగా ఎర్రగొండపాలెం లోని చైతన్య హై స్కూల్, కృష్ణ వేణి, నలందా స్కూల్స్ నందు పరీక్షల నిర్వహణను స్థానిక మండల విద్యాశాఖ అధికారి పి.ఆంజనేయులు పర్యవేక్షించారు. మార్చి 2026 లో జరుగనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి పాఠశాలలోని తరగతి గదులను, బల్లలు ఎలెక్ట్రిసిటీ, త్రాగు నీరు, టాయిలెట్స్ లాంటి వసతులు పరిశీలించి పర్యవేక్షించారు .

## రెల్లలపాలెం, రొబ్బసింగిపాఠశాల భవనానికి భూమి పూజ

మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు



**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** డౌనురు పంచాయతీ రెల్లల పాలెం, రొబ్బర్ సింగి గ్రామాల్లో ఏ డబ్ల్యు ఈ నిధులతో చేపట్టే పాఠశాల భవనాలకు సర్పంచ్ పొట్టిక భవాని కో-ఆపరేటివ్ చైర్మన్ సుమ్మర్ల సాంబశివరావు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు మాట్లాడుతూ పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు రొబ్బసింగి రెల్లలపాలెం, 13 లక్షల 50 వేల తో రెండు భువనాలు ను శంకుస్థాపన చేయడం జరిగింది అన్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యార్థులు చదువుకు విద్యాశాఖ మంత్రి అధిక ప్రాధాన్యత ఇస్తున్నరని అన్నారు. అలాగే గ్రామాలు అభివృద్ధి చేసేందుకు సీసీ రోడ్లు డ్రైనేజీలు పంచాయతీ భవనాలను నిర్మిస్తూ అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం దూసుకుపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు బోనంగి సత్యవతి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గర్రెంగి రాజేశ్వరి, పోకడ దేవి, ఉపాధ్యక్షురాలు గాం రమాదేవి ఉపసర్పంచ్ రాజబాబు సురేష్ పాడి వెంకటేశు గ్రామస్తులు పాల్గొన్నారు

## యానాం తాలూకా న్యాయసేవాకమిటీ ఆధ్వర్యంలో 2007 చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన న్యాయవాదులు.




**యానం నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** యానాం తాలూకా న్యాయసేవాకమిటీ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు- సీనియర్ సిటిజన్ల నిర్వహణ సంక్షేమ 2007 చట్టంపై మైంటెనెన్సు అండ్ వెల్ఫేర్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ యాక్ట్ 2007 అవగాహన కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు- సీనియర్ సిటిజన్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది పడాల వెంకట సుబ్బారావు చట్టంలోని నిబంధనలను మైంటెనెన్సు అండ్ వెల్ఫేర్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ యాక్ట్ 2007 చట్టంపై వివరిస్తూ రాబోయే సవరణ బిల్లు 2019 గురించి అవగాహన పై మాట్లాడారు.మరియు ప్రముఖ న్యాయవాది పి.ఆదినారాయణ మూర్తి తల్లిదండ్రులకు- సీనియర్ సిటిజన్లకు వందన సమర్పణతో కార్యక్రమాన్ని ముగించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది కమిడి విజయ్ కుమార్, న్యాయవాదులు ఉషారాణి,అంబిక, భవాని, సుధారాణి న్యాయస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## పి ఫోర్ పథకం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్న యానాది కుటుంబాలు



**చెరుకుపల్లి నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన %జు%4 పథకం పట్ల మండలంలో ఎంపికైన యానాది కుటుంబాల వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని తూర్పు పాలెం గ్రామపంచాయతీ పరిధిలో నాలుగు ఎస్టీ కుటుంబాల్లోని అర్హత కలిగిన వ్యక్తులకు నాటి జిల్లా కలెక్టర్ వెంకట మురళీకృష్ణ తన పరిధిలోని నిధుల నుండి ఆర్థిక సహాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా కలెక్టర్ ప్రత్యేక నిధి ద్వారా ఒక్కొక్కరికి 65 వేల రూపాయలు తో నలుగురికి నాలుగు ఆటోలు బ్యాంకు రుణం మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ నెలలు గడుస్తున్నా కలెక్టర్ గారి వద్ద నుండి వచ్చిన హామీ అమలు కాకపోవడంతో ఎంపికైన లబ్ధిదారులు అసహనం నెలకొంది. ఈ విషయమై పలుమార్లు మండలంలోని అధికారులు సంప్రదించినప్పటికీ హామీ నెరవేరలేదని %జు%4 లబ్ధిదారులు వాపోయారు. ఈ విషయమై గత నెల 24వ తేదీన ఎస్టీల స్పెషల్ గ్రీవెన్స్ అర్జీ అందజేశామని అయినప్పటికీ కార్యచరణ నోచుకోలేదని జిల్లా యానాదుల యూత్ ఫెడరేషన్ అధ్యక్షులు చౌటూరి రమేష్ అన్నారు. మరోసారి సోమవారం నాడు గ్రీవెన్స్ సమస్యను పరిష్కరించాలని అర్జీ ఇవ్వటం జరిగిందని ఆయన తెలిపారు.

## శ్రీ గంగమ్మ తల్లి కి పూజ చేసిన ఎంఎల్ఏ కెఈ శ్యాం కుమార్



**క్రిష్ణగిరి నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని కంబాలపాడు గ్రామ శివారులో చెరువు కట్టపై నూతనంగా నిర్మించిన శ్రీ గంగమ్మ తల్లి ఆలయంలో సోమవారం పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాం కుమార్ పూజలు నిర్వహించారు. రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు, మాజీ జడ్పిటిసి సభ్యులు కెఈ జయన్న, మాజీ ఎంపీపీ జయమ్మ దంపతుల ఆధ్వర్యంలో గ్రామ సమీపంలో ఉన్న చెరువు కట్టపై శ్రీ గంగమ్మ తల్లి ఆలయాన్ని నిర్మించి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాం కుమార్ ఆలయానికి చేరుకొని శ్రీ గంగమ్మ తల్లి అమ్మవారికి పూజలు చేశారు.

## మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ నిరసిస్తూ 38,40,41 వార్డులలో రచ్చబండ

-ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతున్న చంద్రబాబు

-ప్రజల తరుపున పోరాటం చేస్తూనే వుంటాం, ప్రైవేటీకరణ ఉద్యమం ఆగదు

-38,40,41 వ వార్డు రచ్చబండ కార్యక్రమంలో మాజీ ఎంపీ భరత్







**రాజమహేంద్రవరం, నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ సీపీ కోటి సంతకాల సేకరణ, బాబు షూరిటి మోసాలపై 38,40,41 వ వార్డులకు రచ్చబండ కార్యక్రమం స్థానిక సీతంపేట సెంటర్ దగ్గర సోమవారం ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగ మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు. దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ ను అడ్డుకోడానికి జగనన్న పిలుపు మేరకు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి, కోటి సంతకాల సేకరణ చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే ఈరోజు 38,40,41 వార్డులకు సంబంధించి రచ్చబండ కార్యక్రమాన్ని ఇక్కడున్న నాయకులు ముఖ్యంగా ఇంచార్జీలు కట్టా వెంకటేష్ మిత్ర బృందం కలసి ఏర్పాటు చేశారని అభినందించారు. ప్రజలకు ఎన్నో కల్లబొల్లి కబుర్లు, మాయమాటలు చెప్పేసి సూపర్ సిక్స్ మోసం ఫిక్స్ అంటూ పబ్బం గడిపేద్దామంటే కుదరదని భరత్ అన్నారు. ప్రభుత్వ ఆస్తులను అన్యాక్రాంతం చేస్తూ తన మనుషులకు అమ్మేద్దం అనుకుంటే జగనన్న పార్టీ చూస్తూ ఊరుకోదని ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుంది అని భరత్ అన్నారు. ర్యాలీ లో పలువురు నాయకులు నా మీద సుమారు 26 మంది మీద కేసులు పెట్టడం జరిగింది అని తాటాకు చప్పుళ్లకు బెదిరేది లేదని, పోరాటం తప్పదు అని హెచ్చరించారు. ఇప్పటికీ 10 కేసులు పెట్టారు ఇంకో 100 పెట్టండి భయపడేది వెనుతిరిగేది లేదు. నీచ నికృష్ట రాజకీయాలను మానాలని ఈవీఎం ఎమ్మెల్యే కు హితవు పలికారు.. పోలీస్ సిబ్బంది కూడా అత్యుత్సాహం ప్రదర్శించవద్దని ఎల్లవేళల మీదే అధికారం అని విర్రవీగవద్దనీ మాకు అవకాశం వచ్చిన రోజు అన్ని తలక్రిందులు అయిపోతాయి అన్నారు.

## చొప్పెల్ల గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు 41 రోజు దీక్ష పూర్తిచేసుకుని శబరిమలకు పయనం





**ఆలమూరు, నవంబర్ 17(అఖండ భూమి న్యూస్):** మండలంలో చొప్పెల్ల గ్రామానికి చెందిన అయ్యప్ప స్వామి దీక్ష తీసుకున్న మాలదారులు శరణు ఘోషతో శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి సోమవారం తరలి వెళ్లారు. గ్రామంలో 41ఒక్క రోజు దీక్ష పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు శివాలయం, శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి అయ్యప్ప స్వామి పీఠాల వద్ద గురు స్వాములు అయ్యప్ప స్వాములకు ఇరుముడి కట్టి శరణు ఘోషతో తల్లిదండ్రులు బంధువులు సమక్షంలో అయ్యప్ప స్వాములు శబరిమలై కి భారీ ఎత్తున తరలి వెళ్లారు.శబరిమలై లో అయ్యప్ప స్వామి దేవాలయం తెరవడంతో భారీ ఎత్తున స్వాములు అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లారు.

## శ్రీశైలదేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలం నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా,ఈబి.సుధాకర్ మరియు వారి బృందం, కర్నూలు వారిచే మృదంగలయ విన్యాసం కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ మృదంగలయ విన్యాసం కార్యక్రమం ఏర్పాటు చేయబడ్డాయి. ఈ లయవిన్యాసంలో వాతాపి గణపతింభజే, భో,శంభో, ఎందరో మహానుభావులు, హిమగిరి తనయే తదితర కీర్తనలను బి.కె. సుధాకర్ తదితరలు ఆలపించనున్నారు. ఈ కార్యక్రమానికి మృదంగ సహకారం శ్రీ కె. సుధాకర్, తబలా సహకారాన్ని వెంకటేష్, వయోలిన్ సహకారాన్ని యశ్వంత్, కీబోర్డు సహకారాన్ని బాలస్వామి, తాళం సహకారాన్ని గీతాంజలిఅందించనునారు. రెండవ కార్యక్రమంలో భాగంగా విజయగౌరి మరియు వారి బృందం, గుంటూరు వారిచే సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటుచేయబడింది. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, ప్రవచనాలు, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్స్అమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## జమ్మిలు గారి తోటలో వనభోజనాలు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామంలో మంగళవారం జెమినీ గారు తోటలో వనభోజనాలు ఈ సందర్భంగా జమ్మిలు అభిమానులు మాట్లాడుతూ కార్తీక మాసంలో వనభోజనాలు ఏర్పాటు చేయాలన్న ఆశయంతో వనభోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ వనభోజనాలకి ప్రతి ఒక్కరు విచ్చేసి వనభోజనంలో పాల్గొని వనభోజనం స్వీకరించి వెళ్లవలసిందిగా వారు కోరారు

## టిడిపి పాలనలోనే రాష్ట్రాభివృద్ధి

ఎంఎల్ఏ కెఈ శ్యాం కుమార్







**క్రిష్ణగిరి/వెల్దుర్తి నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ పాలన లోనే రాష్ట్రం అభివృద్ధి బాట పయనిస్తుందని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని తొగర్చేడు గ్రామానికి కోటి 20 లక్షలతో నిర్మించిన నూతన బిటి రోడ్డును, టి.గోకులపాడు గ్రామానికి కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించిన బీటీ రోడ్డును ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించే సత్తా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే ఉందన్నారు. రాబోయే కాలంలో మండలంలో అన్ని గ్రామాల్లో సీసీ, బిటి రోడ్డు నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. టి. గోకులపాడు గ్రామ శివారులో ఉన్న హంద్రీనది పై వంతెన నిర్మాణ%శీ% చేపట్టాలని గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కెయి శ్యాం కుమార్ దృష్టికి తీసుకువెళ్ళగా ఆయన స్పందించి వంతెన నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆలంకొండ నబి సాహెబ్, టిడిపి మండల అధ్యక్షులు దామోదర్ నాయుడు, ఎంపిడిఓ మోహన్ కుమార్,సీనియర్ నాయకులు మద్రి శ్రీరాములు, వెల్దుర్తి మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్, వెల్దుర్తి మండల టిడిపి అధ్యక్షులు బలరాం గౌడ్, ఆచారి,కర్నూలు పార్లమెంట్ లీగల్ సెల్ కార్యదర్శి ఎల్ వి.ప్రసాద్, రామళ్లకోట రామకృష్ణ ఆచారి,మండల కార్యదర్శి గురుస్వామి,తెలుగు యువత అధ్యక్షులు ఎస్ఎండి రఫీ, తొగర్చేడు గ్రామ సర్పంచ్ రేణుక శివరాముడు, రామాంజనేయులు, కాంతన్న, టి. గోకులపాడు సర్పంచ్ చిన్న రామాంజనేయులు, న్యాయవాది లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు



మోడీ అడుగులకు మడుగులు వత్తుతున్న రాష్ట్ర ప్రభుత్వం....

సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు ఆరోపణ...

**భువనగిరి నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** వామపక్ష పార్టీలు నాటి యుపిఏ ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి, గ్రామీణ పేదలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఏర్పాటు చేసిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తుందని సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ ఆరోపించారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటింటికీ సర్వే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వత్తాసు పలకడం దురదృష్టకరమని అన్నారు. కేవైసీ డిజిటలైజేషన్ పేరుతో 27 లక్షల మంది ఉపాధి హామీ కూలీలను తొలగించడం అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో చట్టానికి తోట్లు పొడిచి, దరఖాస్తు చేసుకున్న ఏ ఒక్కరికి కూడా నూతనంగా జాబ్ కార్డులు ఇవ్వకుండా, కేంద్ర ప్రభుత్వ విధానాలనే అమలు చేయడం సమంజసం కాదని అన్నారు. పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం ఎత్తివేయాలనే కుట్రలో భాగంగా ఉపాధి హామీ పథకం మౌలిక చట్టాలకే కొర్రీలు పెడుతూ కూలీలకు 100 రోజుల ఉపాధి హామీ కల్పించే బాధ్యతల నుండి తప్పించుకోవాలని చూస్తున్నదని ఆరోపించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం తీసుకొచ్చి, ఆధార్, ఉపాధి జాబ్ కార్డు, మండల కేంద్రంలోని బ్యాంకు అకౌంట్ లింకులు సరిగా లేవని సాకుతో ఇప్పటికే లక్షల జాబ్ కార్డులను తొలగించారని వివరించారు. ఒకపక్క గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకులను అనుసంధానం పేరుతో మూసివేశారని చెప్పారు. మరోవైపు ఆధార్ కార్డులు కూడా చాలామందికి జనరేట్ కాలేదని వచ్చిన కార్డులలో పేర్లు తప్పులు సరి చేసుకోవడానికి ఆధార్ సెంటర్లు అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్మికులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కార్మికులకు సకల సౌకర్యాలు కల్పించిన ప్రభుత్వం కూడా మాట్లాడకుండా అనుసంధానం చేస్తే కార్మికుల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. పని ప్రదేశంలో రెండుసార్లు ఉదయం, సాయంత్రం ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని నిబంధన తెచ్చిందని గుర్తు చేశారు. ఆచరణలో అటవీ ప్రాంతాలు, మారుమూల గ్రామాలలో ఇంటర్నెట్ సౌకర్యమే లేదని అన్నారు. ఉపాధి సిబ్బందికి కంప్యూటర్ నెట్ సౌకర్యం వంటి కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేని ఫలితంగా పనికి వచ్చిన కూలీలను ఆన్లైన్లో అప్లోడ్ చేయడం వలన కూలీలు పనికి రావడంలేదని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. చేసిన పనికి వారం రోజులలో వేతనాలు చెల్లించాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం చెబుతుంటే, సంవత్సరాల తరబడి వేతనాలను కేంద్ర ప్రభుత్వం పెండింగ్లో పెట్టడం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ మౌలిక సూత్రాలకు తిలోదకాలు ఇవ్వడం కాదా అని నిలదీశారు. ఉపాధి హామీ పనికి పోతే కూలి సరిగ పడడం లేదని, వారం వారం డబ్బులు రావు అనే అబద్ధత భావం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలలో పెరిగిందని తెలిపారు. ఇలాంటి విధానాలతో ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం నూతనంగా దరఖాస్తు చేసుకున్న వారిలో ఒకే కుటుంబంలో ఉమ్మడి జాబు కార్డులు ఉన్నా వారు వేరువేరుగా మార్చాలని దరఖాస్తు పెట్టుకుంటే వాటిని అధికారులు తీసుకోకుండా, రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తీసుకువచ్చిందని అన్నారు. నూతన జాబ్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న అనాజిపురం గ్రామంలోనే 200 మందికి పైగా వ్యవసాయ కూలీలకు జాబ్ కార్డులు రాక ఎదురుచూస్తున్నారని చెప్పారు.నూతన జాబు కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఎలాంటి షరతులు లేకుండా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెడుతున్న షరతులకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఈ సందర్భంగా ఆయన ఉపాధి హామీ కార్మికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేష్, సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, మండల నాయకులు అబ్దుల్లాపురం వెంకటేష్, శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్, నాయకులు బొల్లెపల్లి స్వామి, పిట్టల వెంకటేష్, గంగాధరి భాను ప్రకాష్, ఎండి రఫిక్, తదితరులు పాల్గొన్నారు....

## కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని, నాణ్యతతో కూడిన అభివృద్ధి పనులు చేపట్టాలి

సిపిఐ డిమాండ్....







**భువనగిరి నవంబర్ 17. (అఖండభూమి న్యూస్)::** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో గల హౌసింగ్ బోర్డు కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న అంతర్గత మురుగు కాలువ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా నాయకులు ఎండి ఇమ్రాన్ డిమాండ్ చేశారు. సోమవారం నాడు భువనగిరి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంతర్గత మురుగు కాలువ పనుల కోసం కాలనీలోని వీధులలో పైప్ లైన్ చేయడానికి కాలువతీసి %అ% పది రోజులు అవుతున్న పనులు పూర్తి చేయలేదని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పనులు చేసిన కాంట్రాక్టర్ నాణ్యత విషయాలను ప్రశ్నిస్తే ఇంటి యజమానులతో తూర్పుగా ప్రవర్తిస్తూ మీకు అవసరం ఉంటే మీదే కట్టుకోవాలని బెదిరిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన ఆరోపించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఇంటి యజమానులు 3000 రూపాయలు ఖర్చుపెట్టి పైప్లైన్ డ్రైనేజీలో కలపడం జరిగిందని తెలిపారు. తవ్వినప్పుడు మున్సిపల్ నీటి పైపులు కూడా పగలడంతో ప్రతి ఇంటికి రెండు వేల ఖర్చు పెట్టి నల్ల కనెక్షన్లు సొంతగా తీసుకోవడం జరిగిందని వివరించారు. తవ్విన మట్టి తీయకపోగా మాన్ హెూల్ పై వేయడంతో విపరీతమైన దోమలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి లోపలికి వెళ్లాలన్న వృద్ధులు, చిన్నపిల్లలు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గల్లీలో చెత్త బండి, మంచినీటి సరఫరే చేసే ఆటోలు సైతం రావడంలేదని అన్నారు. ఇంటి యజమానులు తమ ద్విచక్ర వాహనాలను ఇతర ప్రాంతాలలో పెట్టి రావడంతో వాహనాలు పోతాయి అనే భయంతో నిత్యం ఆందోళనకు గురవుతున్నారని వివరించారు. వెంటనే మున్సిపల్ కమిషనర్, కలెక్టర్లు స్పందించి సదర్ కాంట్రాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకుని, కాలనీవాసుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు....

అఖండ భూమి

మంగళవారం 18-11-2025

## పలు శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ బీర్ల....





**యాదగిరిగుట్ట నవంబర్ 17.(అఖండభూమి న్యూస్):** కార్తీక మాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని సైదాపూర్ గ్రామంలోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయం, రాజపేట మండల కేంద్రంలోని శివాలయంలో సోమవారం ఉదయం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తన సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ అనితతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరమేశ్వరుడి కరుణ కటాక్షంతో నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంగ సత్యనారాయణ, నమిలే మహేందర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు...

## పలు అభివృద్ధి పనులకు భూమి పూజలు చేసిన ప్రభుత్వ విప్ అయిలయ్య....






**రాజపేట నవంబర్ 17. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్వహిస్తున్న పలు అభివృద్ధి పనులకు సోమవారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భూమి పూజా చేశారు. రాజపేట మండల కేంద్రంలోని గౌడ సామాజిక భవనం, గొల్ల కురుమ సామాజిక భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, పలు సామాజిక వర్గ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల....




**రాజపేట నవంబర్ 17. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం నాడు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. రాజపేట మండలంలోని రేణికుంట గ్రామానికి చెందిన బొడ్డు లక్ష్మీ, పారుపల్లి గ్రామానికి చెందిన రావుల సిద్దమ్మ స్వామి. కుర్రారం గ్రామానికి చెందిన నిలా బాలమణి వీరయ్యల ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని గతంలో ఇచ్చిన మాట ప్రకారం యటా పోట్టెలులు , పట్టు బట్టలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెదింటి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. గత ప్రభుత్వం అనేక కల్లబొల్లి మాటలు చెప్పి, ప్రజలను మోసం చేస్తే, ప్రజా ప్రభుత్వం పేదింటి ప్రజల సొంతింటి కల నెరవేర్చి, వారి కలలను నిజం చేయడం ఆనందంగా ఉందని అన్నారు. దశలవారీగా పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రజా ప్రభుత్వం ఇప్పటికే కార్యచరణ రూపొందించి ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే అయిలయ్య

**రాజపేట నవంబర్ 17. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని బొందుగుల గ్రామ చెరువు నిండి అలుగు పోయడంతో సోమవారంనాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చెరువు అలుగుకు పూజలు చేశారు. అనంతరం మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప విత్తనాలను చెరువులో విడిచారు. బొందుగుల చెరువు నిండటంతో అక్కడి ప్రజలు, రైతుల సంతోషం వ్యక్తం చేయడాన్ని సంతోషంగా స్వీకరించారు. భవిష్యత్తులో నియోజకవర్గంలోని అన్ని చెరువుల నుండి కార్యచరణ రూపొందించి ముందుకు సాగుతున్నానని తెలిపారు. ఆ కార్యచరణలో భాగంగానే గత వేసవికాలంలో నియోజకవర్గంలోని చెరువులను గోదావరి నది జలాలతో నింపి దాదాపు రెండు, మూడు నెలలు పారించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## కొనుగోలు కేంద్రాలకు లారీలను పంపించాలి

సదర్ కాంట్రాక్టర్లపై చర్యలు తప్పవు...

జిల్లా కలెక్టర్ హెచ్చరిక....



**వరిగొండ నవంబర్ 17. (అఖండభూమి న్యూస్):** కొనుగోలు కేంద్రాలకు కాంట్రాక్టర్లు సరిపడా లారీలు పంపించి, ధాన్యాన్ని నిర్దేశిత ప్రాంతానికి తరలించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని సంఘం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికతనికి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు ఎన్ని ధాన్యం కుప్పలు కొనుగోలు చేశారు అని కొనుగోలు నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. తేమ శాతం వచ్చిన దాన్యం కుప్పలు ఎన్ని ఉన్నాయని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యేంతవరకు సంబంధిత నిర్వాహకులు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసుకొని ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.....

## మాదిగ వితంతు ఒంటరి మహిళా బాధ...!!!




**చండూరు మండలం నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సార్ ని నమస్కరించి అడుగుతున్న దళిత ఒంటరి మహిళ అయ్యా నా పేరు ఇరిగి ముత్యాలు భార్య లక్ష్మమ్మ ఒక ప్రకటనలో నా భర్త చనిపోయి మూడు సంవత్సరాలు అవుతున్నది కానీ వితంతువు పెన్షన్ కూడా రాని దర్భాగ్యమైన పరిస్థితి..నాకు ఒక ఏకైక కూతురు ఉన్నది రోజు వారి కూలీ రికాదే గాని దొక్కాదని పరిస్థితి నాది సారు మిమ్మల్ని నమస్కరించి ప్రాధే పడుతున్నాము మీరు అంటే మునుగోడు నియోజకవర్గం లో ప్రతి గడప గడప దేవుని వలె కొలుస్తాము కానీ మా తాస్కానిగూడెంలో.. మా బాధ పట్టించుకుని నాదుడు లేడు సారు,కావున మిమ్మల్ని దయచేసి అడుగుతున్నాను మాకు ఇందిరమ్మ ఇల్లు కూడా నేమ్స్ రాశారు కానీ మాకు రాలేదు సారు మా కూతురు మేము పూరి గుడిసెల్ని జీవనం గడుపుతున్నాము మా బాధ ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితిలో బతుకుతున్నాం కావున మా బాధను మీ దృష్టికి తీసుకొచ్చాము సారు మాకు ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు మా కుటుంబానికి అందేలా చేయండి సార్ ప్రాధేయపడుతుంది ఇరిగి ముత్యాలు వారి కూతురు.. దళితులు అని మా పైన దయ తలుచుకుండా చూడండి సార్ మాకు న్యాయం చేయండి సార్ అని మిమ్మల్ని దేవుని వలె ప్రార్థిస్తాము...

## మృతుల కుటుంబాలకు బియ్యం అందజేసిన బీర్ల ఫౌండేషన్




**పాలేరు నవంబర్ 17. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఏడు, 10 వార్డులకు చెందిన యాట రవి, ఎర్ర ఉదయ్ లు ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా మృతుల నివాసాలకు వెళ్లి పరామర్శించారు. అనంతరం మనోధైర్యాన్ని కల్పించిన వారు కుటుంబ సభ్యులకు బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాజ్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పాము అనిత, నాయకురాలు గడ్డం విజయలక్ష్మి, నాయకులు కాసుల భాస్కర్, ఆలేటి పాండు, సుక్క రామస్వామి, కోనపురం కరుణాకర్, సుక్క సుధాకర్, సంగి రాజు, పాము శివ, యాదగిరి, పరశురాం, మోతే వెంకటేష్, తిరుపతి, గడ్డమీది సాయినాథ్, వారణాసి మార్క్, మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు...

## డిసెంబర్ 1 నుండి 9 వరకు తెలంగాణ ప్రజా పాలన వారోత్సవాలు




**హైదరాబాద్ నవంబర్ 17. (అఖండభూమి న్యూస్):** డిసెంబర్ 1 నుండి 9 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పాలన వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని తెలంగాణ మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. సోమవారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ప్రజాపాలన వారోత్సవాల అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ కు క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సమావేశం ఆమోదించింది. రైసింగ్ తెలంగాణ 2047 లక్ష్యాలను క్యాబినెట్ కులం కుశంగా చర్చించింది. పత్తి కొనుగోలు విషయంలో సిసిఐ నిబంధనలపై సుదీర్ఘంగా చర్చించిన మంత్రివర్గం....

## చండూరు : శ్రీ రామలింగేశ్వర స్వామికి ఘనంగా అభిషేకాలు...!!



**మునుగోడు నియోజకవర్గ ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** కార్తీకమాస చివరి సోమవారం సందర్భంగా చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తులు సందడి చేశారు. భక్తులు శివలింగానికి ఘనంగా పంచామృత అభిషేకాలు నిర్వహించారు. పక్కనే ఉన్న పుట్టు గుండంలో పుణ్య స్థానాలు ఆచరించి, స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేశారు ఆలయ ప్రాంగణం శివనామ స్మరణతో మార్మోగింది...

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి....




**మోట కొండూరు నవంబర్ 17. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రానికి చెందిన నమస్తే తెలంగాణ పాత్రికేయులు మునెగళ్ళ విక్రం కుమార్తె బారసాల (తొట్టెల) కార్యక్రమానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు సుధీర్, నాయకులు ఎండి బురాన్, బాల్దే లింగం, ఎగ్గిడి కృష్ణ, అనంతుల జంగారెడ్డి, బోట్ల నరసింహ, జువిలికపల్లి వెంకటేష్, బోళ్ల మల్కయ్య, బోట్ల ప్రశాంత్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు....

## అయ్యప్ప స్వాములకు నిత్యం అన్నప్రసాద వితరణ దాత : బొబ్బల వెంకట్-రామ్ రెడ్డి (టామ్ రెడ్డి)




**చండూరు మండలం నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా చండూరు మండలం శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం-చండూరు ఓం శ్రీ అన్నపూర్ణాయే నమః అన్నపూర్ణ సాధ పూర్ణ శంకర ప్రాణ వల్లభ జ్ఞాన వైరాగ్య సిధ్యర్థం భిక్షం దేహిచ పార్వతి అయ్యప్ప స్వాములకు అయ్యప్ప స్వాముల మండల దీక్ష కాలంలో నిత్యం అన్నప్రసాద వితరణ దాత : టి ఆర్ ఇన్ఫ్రా డెవలపర్స్ %ాడ% టి ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బొబ్బల వెంకట్-రామ్ రెడ్డి (టామ్ రెడ్డి) వారికి వారి కుటుంబానికి ఎలావేళలో ఆ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని స్వాములు తెలిపారు...

## స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ కేబినెట్ నిర్ణయం...!!





**ప్రతినిధి కురుపాటి గణేష్ నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** డిసెంబర్ రెండో వారంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్.ప్రజాపాలన వారోత్సవాల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు.డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాలు.ఈనెల 24 న హైకోర్టులో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పిటిషన్ పై విచారణ దానికి అనుగుణంగా స్థానిక సంస్థల ఎన్నికల పై నిర్ణయం...

## డీకే అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదాన ప్రసాదం కార్యక్రమం నిర్వహించిన కట్ల గోవర్ధన్ స్వామి కట్ల కవిత మాత వివాహ వార్షిక శుభాకాంక్షలు



**బోరబండ వివేకానంద నగర్ మాదాపూర్ నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** అయ్యప్ప మాల ధరించిన భక్తులందరికీ డీకే అయ్యప్ప స్వామి దేవాలయంలో కట్ల గోవర్ధన్ అన్నదాన కార్యక్రమం అయ్యప్ప భక్తుల అయ్యప్ప స్వాములు అందరికీ మరియు వివేకానంద బోరబండ కాలనీవాసులందరికీ కూడా బిక్ష అందించారు వివాహ వార్షిక కోస్తావా శుభాకాంక్షలు ఆ భగవంతుడు మీకు ఆయురారోగ్యాలుతో సుఖ సంతోషములతో అష్టశయాలతో చూడాలని ప్రార్థిస్తున్నాము మరియు గురు స్వామి డీకే స్వామి ప్రసాద్ రామారావు స్వామి సత్యనారాయణ స్వామి శ్రావణ్ కవిత సుస్మిత నవీన్ భార్గవి సాయికుమార్ ప్రసాద్ రామారావు మరియు అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు

## మల్లేశం మరణం బీజేపీకి తీరని లోటు....



**ఆలేరు నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు మొరిగాడి అలియాస్ జడల మల్లేశం గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం సాయంత్రం తుది శ్వాస విడిచిన విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు సోమవారం నాడు మల్లేశం నివాసానికి వెళ్లి, ఆయన పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిజెపి అభివృద్ధి కోసం మల్లేశం చేసిన కృషిని గుర్తు చేశారు. ఆయన మరణం బీజేపీ పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ, జిల్లా నాయకులు చిరిగే శ్రీనివాస్, నాయకులు కటకం నందం, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎలుగల వెంకటేష్, ఉపాధ్యక్షులు సుక్కరాజు, మండల ప్రధాన కార్యదర్శి బైరెక్ మహేందర్ గౌడ్, పట్టణ నాయకులు పత్తి రాములు, హరికృష్ణ, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

# మాలలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదు

నవంబర్ 23 మాలల రణభేరి మహాసభ ను విజయవంతం చేయాలి

**సూర్యాపేట, నవంబర్ 17(అఖండ బూమి న్యూస్):** మాలలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదు అని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంగరెక్కల సంజయ్ ఆధ్వర్యంలో మాలల రణభేరి మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. సుప్రీం కోర్ట్ సూచనలకు విరుద్ధంగా 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేసి మాలలకు అన్యాయం చేశారని అన్నారు. రోస్టర్ పాయింట్లు సవరణ చేయాలని, దీని వల్ల వచ్చే ఐదు శాతం ఉద్యోగ అవకాశాలు కూడా మాలలకు దక్కకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఎస్సీ విద్యార్థుల స్కాలర్షిప్ ను వెంటనే విడుదల చేయాలని అన్నారు. మాలల కోసం ప్రత్యేకమైన మాల కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులపై శ్వేత పత్రం విడుదల చేసి నిధులను ఖర్చు చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ అన్యాయాన్ని ప్రశ్నించేందుకే నవంబర్ 23న హైదరాబాదు సరూర్ నగర్ స్టేడియం లో మాలల రణభేరి మహాసభకు లక్షమంది మాలలు తరలివచ్చి మహాసభ ను జయప్రద చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బొల్లేదు వినయ్, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అనుములపురి కృష్ణ, మాల మహానాడు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సరళ, రాష్ట్ర మహిళా కార్యదర్శి సుమలత, నల్గొండ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు మధుబాబు, మాల మహానాడు జిల్లా అధ్యక్షురాలు సావిత్రి, రవికాంత్, లలిత, విజయ్, మౌనిక,



## క్రీడలను ప్రోత్సహించిన నాతవరం ఎస్ఐ వైట్ ఆర్కేశ్వరరావు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల వివిధ గ్రామాల లోగల యువతకు భరోసా ఇచ్చి క్రీడల పట్ల పై అవగాహన కల్పిస్తూ యువత చెడు మార్గాల్లో వెళ్లకుండా ఉండాలని దృఢ నిశ్చయముతో క్రీడలను ప్రోత్సహిస్తూ యువతకు వాలీబాల్ తిట్లు క్రికెట్ కిట్లు అందజేసిన వై తారకేశ్వరరావు ఇటువంటి ప్రభుత్వ అధికారి నాతవరం మండలానికి రావడం చాలా అరుదని ఉద్యోగంతో పాటు ప్రజలను మంచి ఆలోచనతో మమేకం చేస్తూ ఉన్నటువంటి తారకేశ్వర రావు గారికి మండల ప్రజలు రుణపడి ఉంటారని కొందరు వాపోయారు ఈ కార్యక్రమంలో చింతకాయల రాజేష్ బాబు జనసేన నాయకులు రాజన్న వీర సూర్యచంద్ర నాటూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ తాండవ ప్రాజెక్టు చైర్మన్ కరక సత్యనారాయణ నర్సీపట్నం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వెలగ వెంకట కృష్ణారావు నాతవరం కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ అప్పిరెడ్డి మాణిక్యం పీకిగూడెం కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ అంకురెడ్డి సన్యాసియా కొంప చిట్టిబాబు మిరపల దొరబాబు

## హత్య చేసిన నిందితుడు మధు భూపాల్ అరెస్ట్

– సీఐ వెంకటేశ్వరరావు




**బేతంచర్ల నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్) :** బేతంచెర్ల మండలం ఆర్ ఎస్ రంగాపురం గ్రామానికి చెందిన సయ్యద్ మహబూబ్ బాషా ను ( 41) ను హత్య చేసిన మధు భూపాల్ ను అరెస్టు చేసినట్లు బేతంచెర్ల సీఐ వెంకటేశ్వరరావు సోమవారం తెలిపారు. సీఐ వివరాల మేరకు... బేతంచెర్ల మండలము, ఆర్ఎస్ రంగాపురం గ్రామములో సయ్యద్ మహబూబ్ బాషా హత్య కేసు బిఎన్ఎస్ కేసులో సయ్యద్ మహబూబ్ బాషా ను హత్య చేసిన వ్యక్తి ముళ్లగుర్తి మధు భూపాలుడు అలియాస్ మధు భూపాల్, అలియాస్ భూపడు, వయస్సు: 29 సం లు తండ్రి: మాధవ స్వామి ఆర్ఎస్ రంగాపురం గ్రామము, బేతంచెర్ల మండలము అను వ్యక్తిని నిన్నటి దినము అనగా 16 వ తేదీన సాయంత్రము 04.00 గం లకు, ఆర్ఎస్.రంగాపురం-మద్దిలేటి స్వామి గుడి కి వెళ్ళు దారిలో ఉన్న, కాశిరెడ్డి నాయన ఆశ్రమము వద్ద, అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి హత్య చేయడానికి ఉపయోగించిన బల్లెమును సీజ్ చేసి, ఈ దినము అనగా 17 వ తేదీన, డోన్ కోర్టు వారి వద్ద హాజరు పెట్టగా, గౌరవ మెజిస్ట్రేట్ సదరు వ్యక్తికి 14 రోజుల జ్యూడిసియల్ రిమాండ్ ఇవ్వడమైనదని అయన తెలిపారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559